నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శనివారం 4-05-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 30 రూ॥ 6.00









# కావ్యదే వరంగల్!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

- కావ్య గెలుపు నల్లేరు మీద నడకే.
- అన్ని వర్గాల ఆదరణ కావ్యకే.
- మహిళా లోకం మద్దతు కావ్యకే.
- బీఆర్ఎస్, బీజేపీకి ఇక చుక్కలే.
- వరంగల్ లో బలంగా కాంగ్రెస్.
- అడ్రస్ గల్లంతైన బీఆర్ఎస్.
- అంతంతమాత్రంగానే బీజేపీ.
- ప్రచారంలో దూసుకుపోతున్న కావ్య.
- మహిళల మంగళహారతుల స్వాగతాలు.
- పల్లెల్లో సంబురంగా ప్రచారం.
- మండుటెండల్లోనూ కాంగ్రెస్ కార్యకర్తల్లో కనిపిస్తున్న ఉత్సాహం.

- కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణుల సంకల్పం.
- విభేదాలు అభూత కల్పనలు.
- పార్టీ బలంగా వున్నప్పుడే ఇలాంటి ఆరోపణలు.
- ఎన్నికలను కాంగ్రెస్ జారవిడుచుకోదు.
- అధికారంలో వుండి ఏ ఒక్క సీటు వదులుకోదు.
- వరంగల్ లో కారుకు లేదు చోటు.
- ఆ పార్టీ ప్రచారానికే దిక్కులేదు.
- కావ్యకు ఎదురులేదు.
- కావ్య గెలుపుకు తిరుగులేదు.
- కడియం రాజకీయ చాణక్యం...విజయాలన్నీ శ్రీహరి సొంతం.
- సొంతంగా ఎదిగిన నేత "శ్రీహరి".
- మచ్చలేని నాయకత్వం "శ్రీహరి"ది.
- "శ్రీహరి నిజాయితీ".."కావ్యకు వరం".
- వరంగల్ లో కాంగ్రెస్ గెలుపుకు మార్గం.
- కావ్య గెలుపు వరంగల్ కాంగ్రెస్ సమిష్టి విజయం.







హైదరాబాద్,నేటిధాత్రి:

వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య గెలుపు నల్లేరు మీద నడకే అనిపిస్తోంది. ఒక బలమైన నాయకుడి వారసురాలిగా, మానవతా విలువలున్న వైద్యురాలిగా, సామాజిక సేవకురాలిగా కావ్యకు ఎంతో గుర్తింపు

12లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

శనివారం 4-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 30 రూ॥ 6.00




# మల్కాజిగిరి నాదే...గెలిచేది నేనే

- ప్రతి చోట, ప్రతి నోట కమలం పాటే.
- కార్యకర్తలే బీజేపీ బలం.

## దేశం కోసం ధర్మం కోసం పని చేసేది బీజేపీ మాత్రమే.

- మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం.
- బీఆర్ఎస్ కు కాలం చెల్లింది.
- కాంగ్రెస్ పని ఖతమైంది.
- మళ్ళీ వికసించేది కమలమే.
- మల్కాజిగిరి లో బీజేపీ గెలిస్తే పుష్కలంగా నిధులు.
- దేశం, రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే బీజేపీ గెలవాలి.
- అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.
- కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతికతే లేదు.

హైదరాబాద్,నేటిధాత్రి:
ఈ పార్లమెంటు ఎన్నికలలో మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి గెలిచేది నేనే నని, ఎగిరేది బిజేపి జెండానే అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు ఈ రోజు దేశం ఇంత ముందంజలో వుందంటే, అంతర్జాతీయ స్థాయిలో శాసించే స్థానంలో వున్నామంటే అందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కారణమన్నారు. మూడోసారి కేంద్రంలో గతం కన్నా ఎక్కువ మెజారిటీతో400 సీట్లతో బిజేపి రికార్డు గెలుపు ఖాయమన్నారు. బిజేపికి కార్యకర్తలే తనకు పెద్ద బలమన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా, నిస్వార్థ పూరితంగా పార్టీ కోసం పని చేసే నాయకులు కేవలం ఒక్క బిజేపిలోనే వుంటారని ఈటెల అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పని చేసే గొప్ప యంత్రాంగం బిజేపి సొంతమని కొనియాడారు. నాయకులుగా మేము తిరగలేని ప్రతి గడపకు ఒకటికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి ప్రచారం చేస్తున్న కార్యకర్తల సేవలు ఎంతో గొప్పగా వున్నాయన్నారు. వాళ్ల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదని అన్నారు. అంతేకాదు బిజేపిలో పని చేస్తున్నందుకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించమని గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నా, వేధిస్తున్నా లెక్క చేయని గుండె ధైర్యం బిజేపి కార్యకర్తల సొంతమని ఈటెల కొనియాడారు. తాను ప్రచారంలో భాగంగా ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఎంతో సాదరంగా ఆహ్వానిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ కారుడిగా తన పోరాటం ప్రజలక తెలుసు. కరోనా సమయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ప్రాణాలకు తెగించి నేను పని చేసిన రోజులు ప్రజలు మర్చిపోలేదు. అందుకే ఎక్కడికి వెళ్లినా నన్ను గెలిపించుకోవడం మా కర్తవ్యం అని ప్రజలు ఇస్తున్న భరోసా ఇస్తున్నారు. అది నాకు కొండంత బలాన్నిస్తుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపించాలని ఈటెల రాజేందర్ ప్రజలను కోరారు. దేశంలో ఎవరి నోట విన్నా కమలం మాట, పాటే వినిపిస్తుందన్నారు. ప్రతి చోట కమలమే వికసిస్తుందని చెప్పారు. మల్కాజిగిరిలో బిజేపి జెండా ఎగురుతుందన్నారు. తన గెలుపు ఎప్పుడో ఖాయమైందని రాజేందర్ చెప్పారు. తెలంగాణలో బిఆర్ఎస్ కు కాలం చెల్లిందని ఈటెల అన్నారు. నమ్మినందుకు ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పని కూడా పార్లమెంటు ఎన్నికలలో ఖతమౌతుందన్నారు. మల్కాజిగిరిలో వికసించేది కమలమే అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థిగా ఈటెల రాజేందర్ పేరు ప్రకటించగానే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయని ఈటెల గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కారుడిగా ప్రజల గుండెల్లో వున్న నాయకుడుగా ప్రజల్లో ఎంతో నాకు ఎంతో గుర్తింపు వుంది. కేసిఆర్ గుండెల్లో నిద్రపోయిన నాయకుడు ఈటెల రాజేందర్ అని జనం అంటుంటే స్వయంగా విన్నాను. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, శ్రామిక, పీడిత, కార్మిక వర్గాలకు అండగా నిలిచిన నాయకుడు ఈటెల రాజేందర్ అని ప్రచారంలో ప్రజలే అంటున్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం నిరంతరం తపిస్తూ, పోరాటం చేసే ఈటెల రాజేందర్ ను గెలిపించుకోవడం మన బాధ్యత అని ప్రజలు చెబుతున్నారు. గత ఎన్నికలలో గెలిచిన రేవంత్ రెడ్డి కనీసం మల్కాజిగిరి ప్రజలకు కనీసం ఐదు పనులు చేయలేదని, జనం ముందుకు ఐదు రోజులు కూడా రాలేదని ఈటెల ఆరోపించారు. ఇప్పుడు ఎక్కడో వుండే సునీత మహేందర్ రెడ్డిని నిలబెట్టి రేవంత్ రెడ్డి మొహం చాటేసుకున్నాడు. అది చాలు బిజేపి గెలుపును తేల్చేయడానికి అని ఈటెల చెప్పారు. బిఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకమైందని ప్రజల్లో ఎప్పుడూ వున్నది, వుండేది ఒక్క బిజేపి మాత్రమే అని ఈటెల అన్నారు. తనను ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఈటెల కోరారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. తెలంగాణ ఐటి కారిడార్, ఫార్మా హబ్, సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణం ఒక్క బిజేపితోనే సాధ్యం. దేశ ఉజ్వలమైన భవిష్యత్తు బిజేపి పార్టీతోనే సాధ్యమౌతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పాలన వల్లనే దేశంలో వెలుగులు నిండాయన్నారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే కేంద్రంలో మూడోసారి బిజేపి అధికారంలోకి రావాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ఎంతో ముందుకు వెళ్తోందని, అన్ని రంగాలలో పురోగమిస్తోం దన్నారు. దేశమంతా నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నాడు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనను మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశమే లేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి పొరపాటున తెలంగాణలో ఓటేస్తే చేజేతులా మనమే అభివృద్ధిని చెడగొట్టుకున్నట్లౌతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి, అలవి కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ గెలిచిందని ఈటెల విమర్శించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మర్చిపోయాడని, మూడు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డికి కేంద్రం నుంచి నిధులు తెచ్చే పరిస్థితి వుండదని అన్నారు. తెలంగాణలో పార్లమెంటు సీట్లు బిజేపి గెలిస్తే పెద్ద ఎత్తున కేంద్ర నిధులు తేవడానికి, తెలంగాణ ను అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుందన్నారు. మల్కాజిగిరి ప్రజలు తనను గెలిపించాలని, కేంద్రం నుంచి ఇతోధికంగా నిధులు తెచ్చి తెలంగాణలోనే మల్కాజిగిరిని నెంబరు వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి ఒప్పించి, తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు తెస్తానని అన్నారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు తెప్పిస్తానన్నారు. యువత ఉపాధి కోసం కృషి చేస్తానని ఈటెల రాజేందర్ చెప్పారు. గత ఎన్నికలలో రేవంత్ రెడ్డి ని ప్రజలు గెలిపిస్తే ఒక్క నాడు నియోజకవర్గానికి వచ్చింది లేదు. కేంద్రం నుంచి నిధులు తెచ్చింది లేరు. రూపాయి పని చేసింది లేదు. కరోనా కాలంలో ప్రజల వద్దకు వచ్చింది లేదు. కాంగ్రెస్ తరుపున సాయం చేసింది లేదు. ఒక్కరికి కూడా రేవంత్ రెడ్డి వైద్య సదుపాయం కల్పించింది లేదు. పేదలను ఆదుకున్నది లేదు. వరదలొచ్చినప్పు కనీసం ప్రజలను పట్టించుకున్నది లేదు. ప్రజలను పరామర్శించింది. కరోనా కాలంలోనైనా, కరువు కాలంలోనైనా, వదరలొచ్చినా ప్రజలకు అండగా నిలిచింది బిజేపి పార్టీయేనని ఈటెల అన్నారు. అందువల్ల నిత్యం ప్రజల్లో వుండే, ప్రజలకు అందుబాటులో వుండే, ప్రజాసేవకే అంకితమైన జీవితం నాదే అని ఈటెల కుండ బద్దలు కట్టినట్లు చెప్పారు. గత రెండు నెలలుగా ప్రజల్లో వున్నది నేనే...ప్రజలను ఒకటికి నాలుగుసార్లు కలిసి, మల్కాజిగిరి సమస్యల మీద అధ్యయనం చేసింది నేనే. అందుకే నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. ప్రజల మీద నమ్మకం వుంది. మా బిజేపి నాయకులు, కార్యకర్తలు, బిజేపి అనుబంధ సంస్థల మీద అపారమైన భరోసా వుంది. నేనే గెలుస్తానన్న ఆత్మస్థైర్యం నాలో కలిగింది. అందుకు నాకోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా కోసం బిజేపి శ్రేణులు పడుతున్న శ్రమ వృధా కాదు. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితులలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మే అవకాశం లేదు. ఎందుకంటే వాళ్లంతా అవకాశ వాదులు. దేశం కోసం ధర్మం కోసం పని చేసేది బిజేపి ఒక్కటే.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి







నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
## 20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



శనివారం 4-05-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 30 రూ॥ 6.00




# రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

- రిజర్వేషన్లు వద్దు కావాలంటే బీజేపీకి ఓటు వేయండి
- ధర్మపురిలో సభలో నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి

**ధర్మపురి, నేటిధాత్రి :**
ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు.
అబద్ధాల పోటి
పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్ల ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడో సారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు.
'రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని

6 లో



# రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజిగిరి బలం

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి :**
బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపిస్తేనే మల్కాజ్‌గిరికి బలం చేకూరుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కేటీఆర్ ట్వీట్ చేశారు. పార్లమెంట్‌లో రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజ్‌గిరికి బలం చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.
మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఏనాడు ఏమీ చేయని, కనీసం ఈ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ %-% నారాపల్లి ఫ్లైఓవర్‌ని కూడా పూర్తి చేయలేకపోయిన బీజేపీకి ఓటేయాలా? అని నిలదీశారు. లేక గత ఎన్నికల్లో గెలిపించినప్పటికి.. ఒక్కరోజు కూడా లోక్‌సభలో మల్కాజిగిరి సమస్యల గురించి ప్రస్తావించని కాంగ్రెస్ పార్టీకి మద్దతియ్యలా..? లేక మల్కాజ్‌గిరి పార్లమెంట్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి.. ఇప్పుడు ఒక సామాన్య కార్యకర్తకు ఎంపీగా అవకాశమిచ్చిన బీఆర్ఎస్ పార్టీని బలపరచాలా..? మల్కాజ్‌గిరి ఓటర్లు తేల్చుకోవాల్సిన తరుణం ఇది అని కేటీఆర్ పేర్కొన్నారు.
మన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేసి, దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి. తన తల్లి పేరు మీద మధుర చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి 50 వేల మందికి పైగా సేవలందించారు. కేసీఆర్ ఆశీర్వాదంతో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి అనే ఒక సామాన్య నాయకుడు.. రాజకీయంగా సీనియర్ నాయకులైన ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి పోటీకి దిగారు. బీజేపీ నుండి ఈటెల రాజేందర్ ఒక వైపు, కాంగ్రెస్ నుండి పట్నం సునీతా రెడ్డి మరో వైపు.. వీళ్ళు ఇద్దరూ మల్కాజ్‌గిరికి చేసిందేమీ లేదు.. చేసేదేమి లేదు. వారిద్దరికి అధికార దాహం తప్ప మరొకటి లేదు. లక్ష్మారెడ్డి గెలిస్తే ఒక సామాన్యుడి గొంతు లోక్‌సభలో వినబడుతుంది. మన మల్కాజ్ గిరి అభివృద్ధి పథాన నిలుస్తుందని కేటీఆర్ తెలిపారు.



# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర

- మళ్లీ రంగంలోకి దిగిన చంద్రబాబు
- కాంగ్రెస్ మాటున రాజకీయాలు
- దేవుడిపై ఒట్టు పెట్టి రేవంత్ మోసం
- కరీంనగర్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**హుస్నాబాద్, నేటిధాత్రి :**
ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణంగా చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుందని.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్

6 లో

## పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు
# చరిత్రను తిరగరాయనున్నారు

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
ఖమ్మం కార్పొరేషన్ వన్ టౌన్. 3 టౌన్ బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో ఖమ్మం జిల్లా.బి ఆర్ ఎస్. పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు. అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభ్యర్థి నామా నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ.ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాట్లాడుతూ. బూత్ కమిటీ సభ్యులకు డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివిధ విషయాలను దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖమ్మం నగర మేయర్ నీరజ, సీనియర్ నాయకులు.ఆర్ జె సి కృష్ణ, వన్ టౌన్. 3 టౌన్ కార్పొరేటర్లు మరియు డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, బూతులు కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా



### రాజీనామాకు సిద్ధం : హరీశ్‌రావు

సిద్దిపేట, నేటిధాత్రి :
సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.

6 లో

# ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

### జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు

6 లో

## కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిపై
# ఎఫ్ఐఆర్ నమోదు



కరీంనగర్, నేటిధాత్రి :
కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుపై ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డింగ్‌లు సృష్టించి.. తన సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేశారని వెలిచాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు బీజేపీ నేత కొట్టె మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. బీజేపీ నేతల ఫిర్యాదుపై స్పందించిన కరీంనగర్ టూటౌన్ పోలీసులు వెలిచాలపై కేసు నమోదు చేశారు.



# రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ దాఖలు

- హాజరైన సోనియా, ప్రియాంక, మల్లికార్జున ఖర్గే
- అమేఠీలో నామినేసన్ వేసిన కిషన్ లాలా - శర్మ

**లక్నో, నేటిధాత్రి :**
రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా

6 లో

# సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి

### ధర్మపురి అర్వింద్ ఫైర్



డెస్క్, నేటిధాత్రి :
రాష్ట్రంలో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరుస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులను మోసం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం

6 లో

# అలా చేస్తే తెలంగాణ అగ్నిగుండమే అవుతుంది

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్

**నాగర్‌కర్నూల్,** నేటిధాత్రి : రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 15 జిల్లాలుగా పునర్విభజన చేస్తే రాష్ట్రం అగ్నిగుండం

6 లో



# పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీస్

- తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల
- గాంధీభవన్‌లో విడుదల చేసిన దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్,** నేటిధాత్రి :
అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలతో పాటు బోలెడన్ని హామీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రత్యేకంగా ఓ మేనిఫెస్టో రిలీజ్ చేసింది జాతీయ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీస్ పేరుతో ఓ మేనిఫెస్టో విడుదల చేసింది. దీన్ని తుక్కుగూడలో జరిగిన సభలో తెలుగులోనూ విడుదల చేశారు. అయితే

6 లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
04-05-2024 శనివారం

# 50 కోట్ల ప్రయాణికుల మైలురాయిని సాధించిన హైదరాబాద్ మెట్రో



**హైదరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాద్ మెట్రో మరో మైలురాయిని చేరుకుంది. తాజాగా 50 కోట్ల ప్రయాణికుల మైలురాయిని దాటింది. ఈ మేరకు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. గ్రీన్ మైల్స్ లాయల్టీ క్లబ్‌ను ఆయన ఆవిష్కరించారు. మెట్రోపై ప్రయాణికులకు నమ్మకం పెరిగిందని ఎన్వీఎస్ రెడ్డి చెప్పారు. మెట్రో రైలు వల్ల 14.5 కోట్ల లీటర్ల ఇంధనం ఆదా అయిందన్నారు. రోజూ 5.5 లక్షల మంది మెట్రోలో ప్రయాణిస్తున్నారు. రెండో దశ మెట్రో రైలుకు డీపీఆర్‌లు సిద్ధమయ్యాయని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.



**హైదరాబాద్, నేటిధాత్రి:**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా నగదు పట్టుబడింది. కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్, శామీర్‌పేట, దుండిగల్‌లో సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈక్రమంలో బ్యాంకులకు నగదు తీసుకెళ్లే వాహనాలల్లో సోదాలు చేశారు. దీంతో సరైన క్యూఆర్ కోడ్‌లు లేకుండా అక్రమంగా డబ్బును తరలిస్తున్నట్లు గుర్తించారు. రెండు వాహనాల్లో కలిసి మొత్తం రూ.98 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. డబ్బును ఎక్కడికి తరలిస్తున్నారు, ఎవరికోసం తీసుకెళుతున్నారనే కోణంలో ఆరాతీస్తున్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు.. రెండు వాహనాలను సీజ్‌చేశారు.

# వాహనాల్లో రూ.98 లక్షలు పట్టివేత

# అధికారం కోసంమే కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలు

◆బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది.



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చింతకుంటరామయ్యపల్లి, చిట్యాల, ఏలేటిరామయ్యపల్లి, గ్రామాలలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రజలను కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు భీమా లాంటి అద్భుతమైన పథకాలు ఇవ్వడం జరిగిందని వివరించారు, కళ్యాణ లక్ష్మితో ఆడబిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలబడ్డారని వృద్ధులకు వికలంగులకు ఒంటరి మహిళలకు ఆసరా ఫించన్లతో అండగా నిలబడ్డారని గుర్తు చేసారు, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఎన్నికల హామీలు అమలు చేయడంలేదని ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మడికోండ రవీందర్ రావు, పాంద్రాల వీరాస్వామి,టౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, రమణాచారి, దామేర రాజు, పులి రవి, కందుల రమేష్, కట్కూరి రాజేందర్, బుట్టి ఉపేందర్ , లింగరెడ్డి, పోశాల రాజు,ఏకు ప్రవీణ్, దూడపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ సభ స్థలానికి సమావేశం స్థలం ఏర్పాట్ల పరిశీ లనకు హాజరైన ఏఐసీసీ ప్రతినిధి



**కూకట్పల్లి, నేటిధాత్రి:**
కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ హైదరాబాదు రానున్న నేపథ్యంలో సమావేశం స్థలం ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన ఏఐ సీసీ ప్రతినిధి రోహిత్ చౌదరి కూక ట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ కోఆర్డి నేటర్ వినయ్ టిపిసిసి ప్రతినిధులు సూరజ్ తివారి సత్యం శ్రీరంగం నా యకులు సతీష్ రెడ్డి లక్ష్మయ్య తది తరులు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ మన హైదరాబాద్ కు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేసేం దుకు ఇక్కడ స్థల ఏర్పాట్ల పరిశీల నకు వచ్చిన అతిథులు మరి వేలా దిమంది కాంగ్రెస్ అభిమానులు శ్రే యోభిలాషులు వాటి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇక్కడికి తల్లి వచ్చేందు కు భారీ ఏర్పాట్లు అన్ని సౌకర్యాల తో కూడినవి జరుగుతున్నట్లు చేరి సతీష్ రెడ్డి మీడియా ప్రతినిధులతో తెలియజేశారు.

# ఘనంగా డాక్టర్ అప్సర్ బాయ్ జన్మదిన వేడుకలు

## అప్సర్ బాయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగ్యరాజ్



**కొల్చారం, (మెదక్), నేటిధాత్రి:**
తూప్రాన్ మున్సిపల్ పరిధిలో లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో బర్త్డే వేడుకలు అర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్ 43వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పేద రైతు కుటుంబం నుంచి వచ్చిన అప్సర్ ఆర్.ఎం.పి డాక్టర్ గా ఎంతోమందికి సహాయ సహకారాలు తక్కువ ఫీజుతో ట్రీట్మెంట్ చేస్తూ తూప్రాన్ మండలంలో ఎంతోమందికి డాక్టర్గా సేవలందించిన డాక్టర్అప్సర్ బాయ్ అనంతరం తూప్రాన్ పట్టణ ప్రముఖులు హాజరై లింగా రెడ్డి గార్డెన్స్ లో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్సర్ భాయ్ ను అభినందించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు, మాజీ సర్పంచ్ పోచయ్య,సీనియర్ జర్నలిస్ట్ జానకిరామ్ సిఆర్, కాంగ్రెస్ నాయకులు జగ్గన్నగారి దామోదర్ రెడ్డి,గుజ సత్యనారాయణ యాదవ్, గంగుమల్ల అచ్యుత్ రెడ్డి,కుమ్మరి రమేష్, బలరాం రెడ్డి,కిష్టారెడ్డి,గుజ మహేష్ యాదవ్, ఆకుల కుమార్, మంజు బేకరి నాగరాజుగౌడ్,గజం నాగరాజు,దొంతి యాదగిరి, ఐలయ్య యాదవ్,సిగ్గీ,రఘుపతి. బొల్లెబోయిన మహేష్ యాదవ్,గౌస్ భాయ్,ఖాదర్,సి. హెచ్.సతీష్, తదితరులు.

# ప్రతి ఓటరు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలి




**భూపాలపల్లి, నేటిధాత్రి:**
శుక్రవారం స్వీప్ నోడల్ అధికారి జడ్పి సిఈఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి జయశంకర్ విగ్రహం వరకు ఓట్ ఫర్ షూర్ నినాదంతో నిర్వహించిన 5కే రన్ ను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు పార్లమెంటు ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కొరకు నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమములో భాగంగా ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంపొందించడానికి 5కే నిర్వహించడం జరిగిందన్నారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ ప్రక్రియలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతం అధికంగా నమోదయ్యే విధంగా సహకరించాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఉదయమే ఓటు హక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రాలకు రావాలని సూచించారు. వృద్ధులు, దివ్యాన్గుల కోసం పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఓటు హక్కు వినియోగం ద్వారానే మంచి పరిపాలకులను ఎంచుకునే వజ్రాయుధం ఓటు హక్కు అని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా ఎన్నికల్లో ఓటు వేయడమే కాకుండా తమ చుట్టుపక్కల వారికి, బంధు మిత్రులను కూడా ఓటు హక్కు వినియగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటును ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోరారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, స్వీప్ నోడల్ అధికారి విజయలక్ష్మీ, సిపిఓ శామ్యూల్, ఉద్యాన అధికారి సంజీవరావు, బిసి, ఎస్సి సంక్షేమ అదికారులు శైలజ, సునీత, జిల్లా ఆర్డీవో మంగీలాల్, పట్టణ ప్రజలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ ఎస్సై మృతి



**రాజన్న సిరిసిల్ల, (నేటిధాత్రి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ ఎస్సై ఖాళీ ప్రసాద్ అనుమానాస్పదంగా గురువారం రాత్రి మృతి చెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన కాళీ ప్రసాద్ మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. అతని భార్య సావిత్రి 18 రోజుల క్రితం చనిపోగా అప్పటినుండి తీవ్ర మనస్థాపనతో మద్యం సేవించేవాడని స్థానికులు తెలిపారు. ఇదే క్రమంలో శుక్రవారం తెల్లవారు జామున ఆయన అద్దెకు ఉంటున్న రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో ఇంటి యజమాని తలుపులు తీసి పిలిచిన పలకక పోవడంతో అనుమా నంతో ఇంటిలోకి వెళ్లిన ఇంటి యజ మాని అప్పటికే మృతి చెందిన ఎక్సైజ్ ఎస్సై కాళీ ప్రసాద్ ను చూసి ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందిం చాడు. సమాచారం అందుకున్న ఎక్సైజ్ సీఐ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన కాళీ ప్రసాద్ ను పరిశీలించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకొని మృతదేహాన్ని పరిశీలించిన ఎస్సై రమాకాంత్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కాళీ ప్రసాద్ కు కుమారుడు సాయి రేవంత్, కూతురు ఉన్నారు. ఎక్సైజ్ ఎస్సై కాళీ ప్రసాద్ అనుమానాస్పదంగా మృతి చెందడంతో ఎక్సైజ్ శాఖలో, మృతుడి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్



**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు చెరువు పూడిక తీత పనులు చేస్తుండగా ఏపీవో రాజు టెక్నికల్ అసిస్టెంట్ శ్రవణ్ కుమార్ ఉపాధి కూలీలకు ఎండలు దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటించాలని ఉపాధి పని ప్రాంతంలో ట్రాక్టర్లలో మట్టి నింపేటప్పుడు జాగ్రత్త ఉండాలని ప్రమాదం జరగకుండా చూసుకోవాలని ఎవరి పేరు మీద వారే రావాలని వేరే వారు రాకూడదని ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించారు

# 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరిక్ష, తొలి ప్రతిభ పట్టా, తొలి మధుర జ్ఞాపక మని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి 10 గ్రేడ్ సాధించిన కస్తూర్బా గాంధీ విద్యాలయం చిట్యాలకు చెందిన కొత్తూరు అంజన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దాపూర్ కు చెందిన ఊరుగొండ సాహిత్య, గాంధీ నగర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన గడ్డం అక్షయ, ముత్యాల అభినయ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో జీ.పీ.ఏ 10 సాధించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విద్యార్థులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి తొలి పరిక్ష అని తన ప్రతిభకు తొలి పట్టా అని, విద్యార్థి జీవితంలో తొలి మధుర జ్ఞాపకమని ఏ విద్యా ఫలితంలో నైనా ముగ్గురి కఠోర శ్రమ దాగి ఉంటుందనీ గురువు, విద్యార్థి, తల్లిదండ్రుల సమిష్టి కృషి ప్రోత్సాహం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతుందని అన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాల్లో ఉంటూ కష్టపడి చదివి మొదటి స్థానం సాధించడం చాలా గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇష్టంతో మంచి ఉన్నత చదువులు చదివి సమాజంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందించే స్థాయికి చేరాలని అన్నారు. విద్యా సముపార్జన ద్వారా మాత్రమే మనిషి ఉన్నత స్థాయికి చేరుకోగలడని, తల్లిదండ్రుల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేసి సమాజం కీర్తించ దగిన గొప్ప పౌరులుగా ఎదిగి తల్లితండ్రులకు అలాగే మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. రామ్ కుమార్, చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కొడెం రఘుపతి, ఎఎంఓ కాగితపు లక్ష్మణ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు టి. శాంత, ఆశీర్వాదం, పరీక్షల విభాగం సహాయకులు కుసుమ కృష్ణమోహన్, ప్రత్యేక అధికారి సుమలత, అకౌంటెంట్ మీనా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తాటి ముంజలు ఎంతో మేలు





**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో గౌడ సంఘం నుండి నారగాని మోహన్ గౌడ్ నేటి ధాత్రి తో మాట్లాడుతూ ప్రధానంగా వేసవికాలంలో దొరికే తాటి ముంజలు ప్రత్యేకమైనవి తాటికల్లుకు ఎంత ప్రాముఖ్యత కలదో అలాంటి ప్రాముఖ్యత తాటి ముంజలకు కలదు ఏప్రిల్, మే నెలలో దొరికే తాటి ముంజలను చిన్న పిల్లల, పెద్దలు ఇష్టపడి తింటారు. తాటి ముంజలు చల్లదనాన్ని అందిస్తుంది వేసవికాలంలో ప్రకృతి వన ప్రసాదం. శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. శరీర శక్తిని జీర్ణ సమస్యలు దూరం చేస్తుంది. వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది మలబద్ధకం తగ్గిస్తుంది గుండె ఆరోగ్యా న్ని కాపాడుతుంది. చర్మ సమస్యలను తగ్గిస్తుంది శరీరం నుండి మలినాలను దూరం చేస్తుంది. కాలేయ సమస్యలను తగ్గిస్తుంది బరువు నియంత్రణలో ఉంచి మండుటెండల నుంచి మానవాళిని కాపాడటంలో తాటి ముంజలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. పల్లెల్లోనే కాదు పట్టణాల్లో కూడా ఈ తాటి ముంజలు విరివిగా దొరుకుతున్నాయి కాబట్టి తాటి ముంజల వలన మానవ ఆరోగ్యం ఎంతో బాగుపడుతుందని నారగాని మోహన్ గౌడ్ తాటి ముంజల గురించి వివరించి చెప్పినాడు

# గొల్లపల్లిలో చలివేంద్రం ఏర్పాటు



**గొల్లపల్లి, నేటిధాత్రి:**
గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రాంతంలో శుక్రవారం రోజున రవీందర్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత నర్సాపురం రవీందర్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగొద్దని సూచించారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న నర్సాపురం రవీందర్ ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాడూరి సత్యనారాయణ, అంబేద్కర్ సంఘ నాయకులు మద్దెల గోవర్ధన్, చెవులమాద్ది మల్లేశం, గంగాధర మధుసూదన్,గడుగు విజయ్, ఆటో యూనియన్ సభ్యులు రాజయ్య, గంగన్న, కిరణ్, అశోక్, పుర ప్రముఖులు అంకం భూమన్న, శాతల్ల లక్ష్మణ్, జెరిపోతుల అనిల్, కలకోట సత్యం,శ్రీధర్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ

04-05-2024 శనివారం

## బీజేవైఎం 56 వ డివిజన్ అధ్యక్షుడిగా ఇమ్మడి సందీప్ నియామకం

**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
56వ డివిజన్ బీజేవైఎం అధ్యక్షుడిగా ఇమ్మడి సందీప్ ను 56వ డివిజన్ అధ్యక్షులు మందోటి మహేందర్ పటేల్ నియామక పత్రం అందజేశారు. తనపై నమ్మకంతో బీజేవైఎం అధ్యక్షులుగా నియమించినందుకు బిజెపి నాయకులకు ఇమ్మడి సందీప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి అమృత రావు , జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కటకం



రాజేష్, డివిజన్ ఉపాధ్యక్షులు లేగల శివరాం, బూత్ అధ్యక్షులు గంద్రసు రాజ్ కుమార్, ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన 10వ వార్డు యువకులు

**పరకాల, నేటిధాత్రి :**
పరకాల మున్సిపాలిటీ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పదవ వార్డు కు చెందిన తెలంగాణ రాష్ట్ర సమితి పదవ వార్డ్ సోషల్ మీడియా అధ్యక్షులు చెరుకు నాగరాజు,తెలంగాణ జాగృతి అధ్యక్షులు చెరుకు సురేష్,తెలంగాణ రాష్ట్ర యూత్ నాయకులు ఏర్ల అరవింద్ కుమార్,పెండెల భరత్ కుమార్,జీడిమెట్ల అనిల్ కుమార్,చెరుకు లక్ష్మణ్ తదితరులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి



మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదవ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్,18వ వార్డు కౌన్సిలర్ ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయి

- నెక్కొండ ఇంటింటి ప్రచారంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి
- మహబూబాద్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ తెలుపు కాయం : రంజిత్ రెడ్డి





**నెక్కొండ, నేటిధాత్రి:**
కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన గుర్తుగా సోనియాగాంధీకి 17 ఎంపీ సీట్లు తెలంగాణలో గెలిచి తెలంగాణ కానుకను అందచేయాలని గత కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంలో మహబూబాబాద్ నుండి ఎంపిగా గెలిచిన బలరాం నాయక్ నెక్కొండ మండల కేంద్రానికి పద్మావతి ఎక్స్ప్రెస్ లాంటి రైళ్లను నిలుపుదల తోపాటు ఎంపీ విధుల కింద నెక్కొండను బంగారు కొండగా తీర్చిదిద్దారని ఆపద వస్తే అన్నా అంటే బలరాం నాయక్ అన్న నెక్కొండ ప్రజలతో నిత్యం మమేకంగా ఉంటారని ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలరాం నాయక్ బలపరచడం జరిగిందని రాహుల్ గాంధీని ప్రధాని చేయాలంటే మహబూబాబాద్ ఎంపి గా బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని నెక్కొండ మండల కేంద్రంలో జరిగిన ఇంటింటి ప్రచారంలో నర్సంపేట టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అన్నారు. అంతకు ముందుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి మరియు గ్రామ దేవత బొడ్రాయి వద్ద నర్సంపేట టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ప్రత్యేక పూజలు కొనసాగించి ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, నెక్కొండ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, గొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, చల్ల పాపిరెడ్డి, ఎండి అన్వర్, రావుల మైపాల్ రెడ్డి, ఎండి అమిద్, వనం ఏకాంతం, మహమ్మద్ అమీర్, షేక్ రఫీ, వద్దే రాజశేఖర్, పొట్లపల్లి వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు మోడీ పాలన అవసరం

➢మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యం. ➢దామెర సమావేశంలో అరూరి రమేష్



**హన్మకొండ జిల్లా, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్మకొండ జిల్లా, దామెర మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి మోడీని గెలిపించడం కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలి. నాకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూడలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నాపైన ఆరోపణలు చేయడం కాదు.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాంగ్రెస్ ఏమీ చేసిందో చెప్పాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే గ్యారంటీ లేదు... హామీలు ఎలా అమలు చేస్తారు. దేశంలో పేద ప్రజలకు 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్నది మోడీ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల మీద చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ఆపాలి. ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించిన నా గెలుపు ను ఆపలేరు. కార్యకర్తలలో ఉన్న జోష్...నా గెలుపుకు దిమా. నేను గెలిచాక వరంగల్ పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రాంత అభివృద్ధికి పాటు పాడతను. నా గెలుపు బాధ్యత మీది.. మిమ్మల్ని కాపాడుకోనే బాధ్యత నాది.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుడాక్టర్ ప్రేమెందర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కాళి ప్రసాద్, మంద ఐలయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు శ్రీరాం రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు జంగిలి నాగరాజు,శక్తి కేంద్ర ఇన్చార్జి రమేష్,రాజ్ కుమార్,రతన్ కుమార్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిదాపడ్డ మండల సర్వసభ సమావేశం

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించబడే సర్వసభ సమావేశం కోరం లేక వాయిదా పడింది. మండల సర్వసభ సమావేశంలో మాత్రమే శాయంపేట ఎంపీటీసీ, కొప్పుల ఎంపిటిసి మాత్రమే హాజరు కాగా మిగతా ఎంపీ టీసీలు సభ్యులు హాజరు కాకపోక్రవడంతో సమావేశాన్ని వాయిదా వేయడం జరిగింది.



**త్రాగునీటి సమస్య ఉండొద్దని అధికారులకు ఆదేశాలు..**

శాయంపేట మండలంలో తాగునీటి కొరత లేకుండా ఉండాలని అధికారులతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖాముఖి. అధికారుల సమావేశం నిర్వహించి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి తాగునీటి సమస్య ఉండొద్దని అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు అన్ని గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# అరూరి రమేష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి:**
వరంగల్ పార్లమెంట్ వర్దన్నపేట నియోజకవర్గం అభ్యర్థి అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా శుక్రవారం ఉదయం 6 గం!! బూత్ స్థాయిలో విస్తృత ప్రచారంలో భాగంగా పూరిగుట్ట తండా, పోలిస్ కాలనీ 60,61బూత్ లలో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు.దేశ అభివృద్ధి,దేశ రక్షణా, దేశ ఆర్థిక పటిష్టత ,బీజేపీ పార్టీ నరేంద్ర మోడీ తోనే సాధ్యం అని తెలుపుతూ సంక్షేమ పతకాలు వివరిస్తూ కేంద్రంచే లబ్ది పొందిన లబ్దిదారులను కలుస్తూ ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో



డివిజన్ అధ్యక్షులు మందోటి మహేందర్ పటేల్, డివిజన్ ఉపాధ్యక్షులు లేగల శివరాం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి అమృతరావు, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కటకం రాజేష్ , బూత్ అధ్యక్షులు గుగులోతు హుస్సేన్ నాయక్ , బొద్దిరెడ్డి సురేందర్ రెడ్డి ,బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు ఇమ్మడి సందీప్ , బూత్ స్థాయి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలి

సీపీఎం పరకాల పట్టణ నాయకుడు మడికొండ ప్రశాంత్

**పరకాల, నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని సిపిఎం పరకాల పట్టణ నాయకుడు మడికొండ ప్రశాంత్ పిలుపునిచ్చారు. మోసపూరిత విధానాలతో కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తుందని,బిజెపి విధానాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని,ప్రజల మధ్య కులం మతం పేరుతో చీలికలను సృష్టిస్తూ,ప్రజా సమస్యలను చర్చ లేకుండా చేసిందని,గతంలో ఎన్నడూ లేని విధంగా పెట్రోలు,డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిసిందని,జీఎస్టీ పేరుతో ప్రజలపై అదనపు భారపు మోపిందని,పెద్ద నోట్లు రద్దుచేసి ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని,విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి భారతీయుడు ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామని మోసం చేసిందని,సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు రంగం సిద్ధం చేసిందని,మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే దేశాన్ని కార్పొరేటు సంస్థలకు అప్పజెప్పేందుకు సిద్ధమైందని



ప్రజలపై భారాలు మోపేందుకు బిజెపి ప్రధానమని పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధి చెప్పాలని ప్రశాంత్ పిలుపునిచ్చారు.

# బస్ షెల్టర్ ప్రారంభం

గ్రామ మాజీసర్పంచ్ భూక్యా రమేష్

**శాయంపేట, నేటిధాత్రి :**
శాయంపేట మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామంలో కీర్తిశేషులు గుగులోతు నరహన్ జ్ఞాపకార్థం నిర్మించిన బస్ షెల్టర్ ను సూర్య నాయక్ తండ మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గుగులోత్ శంకర్ తండ్రి అయిన నరహాన్ జ్ఞాపకార్థం కోసం సూర్య నాయక్ తండలో బస్ షెల్టర్ నిర్మించడం జరిగిందని అన్నారు.ఉన్న ఊరికి ఏదో ఒకటి చేయాలని గొప్ప ఆలోచనలతో మరియు తండ్రి మీద ప్రేమతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.బస్ షెల్టర్ నిర్మాణం కోసం 92,000 రూపాయలు నిర్మాణం చేపట్టడం జరిగింది..




ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ మూర్తి,లింగునాయక్,రాజు,అజ్మీరా దూదా, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లావుడు రవీందర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**హనుమకొండ జిల్లా, నేటిధాత్రి :**
హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 46 మరియు 64వ డివిజన్ మడికొండ నుంచి కాజీపేట మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ యూత్ జనరల్ సెక్రటరీ ఆకుతోట ప్రశాంత్ మరియు కార్తీక్ ఆధ్వర్యంలో సుమారు 200 మందిని యువకులకు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ పార్టీ యూత్ జనరల్ సెక్రటరీ ఆకుతోట ప్రశాంత్, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దేన కార్తీక్ మచ్చు నాని మచ్చుశివ దేనా సాయి దత్త కందుల సాంబ ముచ్చర్ల వెంకటేష్ ఆర్తిక్ విష్ణు నరేష్ రేవంత్ శ్రీనివాస్ తో సుమారు 200 మంది యువకులు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రవిచందర్, కంటెస్టెంట్ కార్పోరేటర్లు బైరి లింగమూర్తి వస్కుల శంకర్ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, వస్కుల నాగరాజు యూత్ నాయకులు పల్లపు అర్జున్ తో పాటు మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి

**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య శుక్రవారం వరంగల్ ఓసిటీ గ్రౌండ్ లో మరియు వరంగల్ ఫోర్ట్ గ్రౌండ్‌లో వాకర్లతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయాన్నే గ్రౌండ్ వద్దకు వెళ్లి వాకర్లు, ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్లు, యువతను కలిశారు. వారితో కలిసి వాకింగ్ చేశారు. క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం అక్కడి కూరగాయలు అమ్మే వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి డా. కడియం కావ్య మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభు



త్వం ఏర్పాటు కావడం ఖాయమని, రాహుల్ గాంధీ నేతృత్వంలో పాంచ్ గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. ఎంపీగా తనను ఆశీర్వదిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని స్పష్టం చేశారు. యువత ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీని గద్దె దించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేద్దాం

**అబద్దాలతో మీ ముందుకు వస్తున్న బీజేపీ మాటలను నమ్మొద్దు**

**శాయంపేట, నేటిధాత్రి :**
పార్లమెంట్ ఎన్నికల్లో మోదీని గద్దె దించి, రాహుల్‌గాంధీనీ ప్రధానిని చేయాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ అన్నారు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని శాయంపేట మండలం పెద్దకోడెపాక, మైలా రం, శాయంపేట మండల కేంద్రంలో జరిగిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వ ర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొన్నారు. అనంతరం అక్కడ కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ అబద్ధాల ఫ్యాక్టరీ అని, ఓటమి భయంతో ఆ పార్టీ చెప్పే అబద్ధాలకు మోసపోవద్దని కోరారు. మోదీ ప్రభుత్వంలో పెట్రోల్, డీజిల్, వంట నూనె, సిలిండర్లు, ఎరువులు,





పప్పులు, కూరగాయల ధరలు పెంచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. మోదీ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకో కుండా, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాచేలా పాలన చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే దేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. వరంగల్ పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని కోరారు

**పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లోకి చేరికలు..**

పెద్దకోడెపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు పలువురు ఈరోజు కాంగ్రెస్ లోకి చేరారు. కాగా, వారికి ఎమ్మెల్యే జీఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రేణుకుంట్ల పృథ్వీరాజ్, మంద నరేష్, కుక్కల రాజు, కుక్కల సంతోష్ ఉన్నారు.



# రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి

- రిజర్వేషన్లు వద్దు కావాలంటే బీజేపీకి ఓటు వేయండి
- ధర్మపురిలో సభలో నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి

**ధర్మపురి, నేటిధాత్రి :**
ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్ధాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడో సారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు.
'రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలనుపడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు.
రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికిపదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాలకులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు.
ఆయన. ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారనిఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటదని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్.మంచిర్యాలలో మల్టీ స్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు.వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకాఎంతో చేశారని అన్నారు.
స్పీకర్ పదవికే శ్రీపాద రావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు.విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగేనైతక హక్కు లేదని ఆరోపించారు.



# హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిని చేసే కుట్ర

**హుస్నాబాద్, నేటిధాత్రి :**
ఆరు గ్యారంటీల్లో ఒకటే ఇచ్చి ఐదు అమలు చేసినట్లు కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. వాళ్ల ఆటలు సాగకూడదంటే బీఆర్ఎస్‌ను గెలిపిం చాలన్నారు. రేవంత్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని బాబు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేటలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాధారణంగా చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుందని.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయని వ్యాఖ్యానించారు. ఆ పార్టీకి శిక్ష పడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు గ్యారంటీల అమలుకు దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర సరకుల ధరల కొండెక్కాయి. పింఛన్లు రావడం లేదు. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ పోయాయి. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. మీరు వినోద్‌ను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్‌కు ఏం చేశారు? భాజపా పదేళ్ల పాలనలో పప్పు, ఉప్పు ధరలు పెరిగాయి. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. ఆయన పాలనలో మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. ప్రాజెక్టులు కట్టింది.. పనులు చేసింది మేమే. ప్రత్యేక ప్యాకేజ్ ఇచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే కరెంటు మోటార్లు కాలుతున్నాయి. తండాలను పంచాయతీలు చేసింది.. లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చింది మేమే. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చారు.. రేవంత్ చేసిందేమీ లేదు. అబద్దాలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇవి తెలంగాణ భవిష్యత్, తలరాతను మార్చే ఎన్నికలని హరీశ్ రావు అన్నారు. ఆరు గ్యారంటీల్లో ఒక్కటే అమలుచేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సిద్దిపేట జిల్లా అక్కంపేటలో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్నవస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయినట్లు అయిందన్నారు. చెక్‌బౌన్స్ అయితే శిక్ష పడుతుంది.. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. అందుకు కాంగ్రెస్‌కు శిక్ష పడాలని చెప్పారు. సీఎం రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. ఈ ఎన్నికల్లో వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. ఆయన అభివృద్ధి సాధకుడు. గత ఐదేండ్లలో కరీంనగర్‌కు బండి సంజయ్ ఏం చేశాడు?, బీజేపీ పదేండ్ల పాలనలో ఉప్పు, పప్పు ధరలు పెరిగాయి. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనలో అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశాం. హస్తం పార్టీ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మీటర్లు కాలిపోతున్నయ్, రిపేరుకు రూ.10 వేలు ఖర్చవుతోంది. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చుండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ.. చేతలు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలగాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలి.' అని హరీశ్ రావు అన్నారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కూడా పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ ముఖ్యమంత్రి

డెస్క్, నేటిధాత్రి :
రాష్ట్రంలో మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరుస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెరకు రైతులను మోసం చేస్తోందని నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ధర్మపురి అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూతబడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించేందుకు రూ.42వేల కోట్లు బ్యాంకులకు చెల్లించేందుకు జరుగుతున్న యత్నాలను ఆయన బయటపెట్టారు. రూ.600 కోట్ల అప్పు ఉంటే రూ.42 వేల కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. ఇది పూర్తిగా ఎన్నికల స్టంట్ అని విమర్శించారు.
షుగర్ ఫ్యాక్టరీ భూముల్లో రియల్ ఎస్టేట్ దందా చేసేందుకే రేవంత్ రెడ్డి హడావుడిగా బకాయిల విడుదలకు బ్యాంకర్లతో చర్చిస్తున్నారని ధర్మపురి అర్వింద్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రియల్ఎస్టేట్ ముఖ్యమంత్రి అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం రైతులకు రుణమాఫీ జరగదని వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే కాంగ్రెస్ ప్రభువు, ఓటర్లు గుర్తుకొస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలు... ఆరు గుడ్డలాంటివి అని.. అవి ఎప్పుడు పొదుగుతాయో తెలియవని విమర్శించారు. రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పి.. రైతుబంధును బంద్ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

# కేసీఆర్ కాంగ్రెస్‌లో చేరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకం
- సీఎం రేవంత్ దిగజారి మాట్లాడుతున్నారు
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమంటూ బాంబ్ పేల్చారు. హైదరాబాద్‌ను యూటీ చేయాలని కేటీఆర్ కలలు కంటున్నారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని అన్నారు. వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని అంబేద్కర్ చెప్తే.. ముస్లిం రిజర్వేషన్లను తెరపైకి తెచ్చారన్నారు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందని విమర్శించారు. కులాల పేరు మీద రిజర్వేషన్లు వద్దనేది రాజీవ్ గాంధీ వాదనన్నారు. రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ బ్లడ్ కాదని.. రేవంత్ కాంగ్రెస్ నేతలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ముస్లింలకు రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేస్తే.. సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. కేసీఆర్ గతంలో ముస్లింలకు 12శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. కేసీఆర్‌కు ఎలాంటి గతి పట్టిందో అదే గతి రేవంత్ రెడ్డికి పడుతుందని వ్యాఖ్యలు చేశారు. మోదీ మూడోసారి ప్రధాని అవుతారని రేవంత్ రెడ్డి ఓర్వలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గాడిద గుడ్డు కాదు... పాము గుడ్డు గుర్తు కాంగ్రెస్‌కు ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేయించాలంటూ సెటైర్ విసిరారు. ప్రధాని మోదీ గురించి మాట్లాడేందుకు కేటీఆర్‌కు సిగ్గు ఉండాలన్నారు. ఎన్నికల్లో గెలవమన్న భయంతోనే సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ పోటీ చేయడం లేదని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అబద్దాలతో అడ్డదారులు తొక్కుతోందని లక్ష్మణ్ విమర్శించారు. లాగైనా గెలవాలని.. హస్తం నేతలు వర్గాల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి దిగజారుడు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రిజర్వేషన్లపై కావాలనే ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అనేకసార్లు అవమానించిందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక అంబేద్కర్‌కు గౌరవం పెంచిందన్నారు. దళితులు, ఆదివాసీలకు అధికారం అందించిన ఘనత తమ పార్టీకే దక్కిందని చెప్పారు. రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ యూటీ కావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కోరుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు.

# ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్ బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.

# పాంచ్ న్యాయ్ - పచ్చీస్ గ్యారంటీస్

**హైదరాబాద్,** నేటిధాత్రి :
అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలతో పాటు బోలెడన్ని హామిలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రత్యేకంగా ఓ మేనిఫెస్టో రిలీజ్ చేసింది జాతీయ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ – పచ్చీస్ గ్యారంటీస్ పేరుతో ఓ మేనిఫెస్టో విడుదల చేసింది. దీన్ని తుక్కుగూడలో జరిగిన సభలో తెలుగులోనూ విడుదల చేశారు. అయితే తెలంగాణకు ఏమి చేస్తారో ప్రత్యేకంగా మేనిఫెస్టో విడుదల చేయాలనుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏమేమి చేస్తామో వివరిస్తూ.. మేనిపెస్టోను సిద్ధం చేసి.. విడుదల చేశారు. తెలంగాణ ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామిల పేరుతో దీన్ని రూపొందించారు. మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో 23 అంశాలు చేర్చినట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే విభజన చట్టం హామీలు అమలు చేస్తామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యువత కోసం వివిధ యూనివర్సిటీలు తెస్తామన్నారు. మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. ఏపీలో కలిపిన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం చేస్తామన్నారు. పాలమూరు–రంగారెడ్డికి జాతీయ హోదా కల్పిస్తామని తెలిపారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు పెంచుతామని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు.. ప్రతి గడపకు మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల క్రమంలో.. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హామీలు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నట్లు మేనిఫెస్టోలో స్పష్టం చేసింది. ఇందులో హైదరాబాద్ –టూ– బెంగళూరు ఐటీ ఆండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ముఖ్యమైనది. రాష్ట్ర అవసరాలు ఆలోచించి మరీ మేనిఫెస్టో తయారుచేశామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, మేడారం జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పారు. ఈ మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం జరిగేలా రూపొందించి నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు చేశామని వెల్లడించారు. పాంచ్ న్యాయ్.. పచ్చీస్ గ్యారంటీలో భాగంగా మేనిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందిని.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం ఏర్పాటు , మేడారం జాతరకు జాతీయ హోదా, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఐటీఐఆర్ ప్రాజెక్టు ప్రారంభం, భద్రాచలం వద్ద ఏపీలో విలీనమైన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం వంటి హామీలు ఉన్నాయి. అలాగే 4 సైనిక పాఠశాలలు ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు, కేంద్ర నిధులు నేరుగా స్థానిక సంస్థలకు అందేలా చూడటం, సౌరశక్తి ఉత్పత్తి ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు.విభజన హామీలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని.. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరుపుతామని ప్రకటించారు. రాష్ట్రంలో మైనింగ్ విశ్వవిద్యాలయం ఏర్పాటు రామగుండం–మణుగూరు కొత్త రైల్వే లైను ఏర్పాటు, రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు వంటి హామీ?లను ఇచ్చారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ చైర్మన్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అజారుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, చిన్నారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

# అలా చేస్తే తెలంగాణ అగ్నిగుండమే అవుతుంది

నాగర్‌కర్నూల్, నేటిధాత్రి :
రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 15 జిల్లాలుగా పునర్విభజన చేస్తే రాష్ట్రం అగ్నిగుండం మారుతుందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ పాలనలో 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా పునర్విభజనచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని 15 జిల్లాలను కుదించే అవకాశం ఉందన్నారు.
కొత్త జిల్లాల కేంద్రంగా పాలన సవ్యంగా సాగుతున్నదని, మళ్లీ జిల్లాల సంఖ్యను కుదిస్తే కొత్త సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. నాలుగు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి పాలమూరును రెండు జిల్లాలుగా మార్చే అవకాశం ఉందన్నారు. ఇదే జరిగితే జోగులాంబ గద్వాలను మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తిని నాగర్ కర్నూలు జిల్లాలో కలిపి అవకాశం ఉందన్నారు. జిల్లాల మార్పుకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామన్నారు.

## ప్రాంతేతరుడైన మల్లు రవిని ఓడించాలి...

ప్రాంతేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని ఓడించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు ఎంపీగా గెలిచినా ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన సోదరుడు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఎలాగైనా గెలిపించుకోవాలని ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మల్లురవిని గెలిపిస్తే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు నోట్ల కట్టలు తీసుకుపోయే వ్యక్తిగా మిగులుతాడు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడని తెలిపారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తాను, గురుకులాల కార్యదర్శిగా పేద బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం కృషిచేసి, వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానన్నారు. స్థానికుడైన తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మత విభేదాలు సృష్టించే బిజెపిని ఓడిద్దాం..

బీజేపీ మతాల మధ్య విద్వేషాలు రగిలిస్తుందన్నారు. ఇంటింటికి అయోధ్య రామాలయం అక్షింతలు పంపుతూ హిందూ ధర్మాన్ని తామే రక్షిస్తున్నామనట్లు ప్రకటనలు చేస్తున్నారన్నారని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కంటే ముందే దేశంలో కోట్లాది రామ మందిరాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో 400 ఎంపీ స్థానాలతో అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లను తొలగిస్తుందని హెచ్చరించారు. కర్ణాటక సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అనేక మంది అమ్మాయిలను వేధించి, అత్యాచారాలకు పాల్పడిన రేపిస్టుకు ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, సాక్షాత్తు నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.

## రైతులకు మద్దతుగా పోస్ట్ కార్డు ఉద్యమం..

కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తానన్నా హామీ నెరవేరలేదన్నారు. రైతుబంధు, రైతు కూలీలకు రూపాయలు 12,000 హామీ అటకెక్కిందన్నారు. వరికి రూ.500 బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.
రైతుల తరుపున పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం జారీచేసిన జీవో.నెం.46 ను సవరించాలని అన్నారు.

# రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ దాఖలు

**లక్నో,** నేటిధాత్రి :
రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాబర్ట్ వాద్రా ఉన్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు ఎంపిక కావడంతో రాయ్ బరేలీ నుంచి ఈ సారి రాహుల్ పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీ నుంచి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ పోటీకి దింపింది. అయితే ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆమె ఎందుకనో దూరంగా ఉన్నారు. మరోవైపు అమెథీ నుంచి కిశోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. ఈ రెండు స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లకు శుక్రవారం చివరితేదీ కావడంతో రాహుల్ నామినేషన్ వేశారు. వయోనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ మరోసారి అక్కడి నుంచే పోటీచేశారు. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ పూర్తయ్యింది. ఇకపోతే చాలకాలం తరవాత గాంధీయేతరులకు అమేథీలో టిక్కెట్ ఇచ్చారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకా చెప్పాలంటే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం జోరుగా సాగింది. ఈక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తేలుతుందని ఈ సంధ్భంగా ఆయన స్పష్టం చేశారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీ నుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషయం గాంధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు.అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు. ఇక అమేఠీ నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే.. 2019లో ఇదే స్థానం నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ... స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

# సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నా

సిద్దిపేట, నేటిధాత్రి :
సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.
కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్దిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు.
వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్దిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్ధం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కిమ్ సుఖం కోసం ఏటా 25 మంది కన్యలు!



**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌ను సంతోషపెట్టడా నికి ఏటా 25 మంది కన్యలను ఎం పిక చేస్తారనే విషయం వెలుగులోకి వచ్చింది. ఈ 25 మంది కన్యల బృందాన్ని 'ప్లెజర్ స్కాడ్' అని పిలుస్తారు. వీరిని ఎంపిక చేసేటపుడు అందంతోపాటు కుటుంబ నేపథ్యాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఆ దేశం నుంచి తప్పించుకుని పారిపోయిన యువతి యూన్మి పార్క్ బయటపెట్టిన సంచలన విషయాల్లో ఇదొకటి. ఈ కిమ్ ప్లెజర్ స్కాడ్ కోసం తాను కూడా రెండుసార్లు ప్రయత్నించానని, అయితే తన కుటుంబ నేపథ్యం కారణంగా తాను ఎంపిక కాలేదని ఆమె చెప్పారు.

# ఊటీలోనూ ఉడుకుతున్నది 38 ఏండ్ల తర్వాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు

**ఊటీ, నేటిధాత్రి:** వేసవి తాపం నుంచి ఉపశమనం పొందడానికి పర్యాటకులు ఊటీ వంటి ప్రదేశాలకు వెళ్తుంటారు. అయితే వేసవి విడిది కేంద్రమైన ఊటీలోనే ఈ ఏడాది ఎండలు భయపెడుతున్నాయి. ఈ హిల్ స్టేషన్‌లో ఏప్రిల్ 29న 29 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే 5.4 డిగ్రీలు ఎక్కువని ప్రాంతీయ వాతావరణ శాఖ అధికారి ఒకరు తెలిపారు. అలాగే మే 1న సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ నమోదైంది. 1986 ఏప్రిల్ 29న 28.5 డిగ్రీలు నమోదైందని, 38 ఏండ్ల తర్వాత ఆ రికార్డు బద్ధలైందని ఆయన చెప్పారు. అయితే రాత్రి వేళలో మాత్రం



వాతావరణం చల్లగానే ఉండటం టూరిస్టులకు ఊరటనిచ్చే విషయం.

# కాళికా వేషం వేసిన యువకుడు.. రాక్షసుడి వేషం వేసిన బాలుడి గొంతు కోసి హత్య

**లక్నో, నేటిదాత్రి:** ఒక యువకుడు కాళికా దేవి వేషం వేశాడు. కత్తి చేతపట్టిన అతడు రాక్షసుడి పాత్ర పోషించిన బాలుడి గొంతు కోసి హత్య చేశాడు. ఇది చూసి అక్కడి వారు షాక్ అయ్యారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బంభియాన్‌పూర్ గ్రామంలోని సుభాష్ సైనీ ఇంట్లో బుధవారం భాగవత కథా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు పలు దేవతల వేషధారణలో నటించారు. అయితే కాళికా దేవి పాత్ర పోషించిన 14 ఏళ్ల బాలుడు ఉన్నట్టుండి చేతిలోని కత్తితో రాక్షసుడి వేషం వేసిన 11 ఏళ్ల బాలుడి గొంతు కోశాడు. ఆ బాలుడ్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే



పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. నిందితుడైన 14 ఏళ్ల బాలుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని ప్రశ్నించిన తర్వాత జువెనైల్ కోర్టులో ప్రవేశపెడతామని పోలీసులు వెల్లడించారు. మరోవైపు రాక్షసుడి ప్రాతలో ఉన్న బాలుడ్ని బెదిరించేందుకు త్రిశూలం వినియోగించాలని కాళీ వేషం వేసిన బాలుడికి సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే త్రిశూలం లభించకపోవడంతో పదునైన కత్తిని అతడు తీసుకువచ్చినట్లు పోలీసులకు చెప్పారు.

# స్కూటీనే వైన్స్‌గా మార్చిన వృద్ధుడు

**కోదాడ నుంచి 100 మద్యం బాటిళ్లు తరలిస్తూ పట్టుబడ్డాడు**



**హైదరాబాద్, నేటిధాత్రి:** ఎన్నికల వేళ అనేక చిత్రవిచిత్రాలు వెలుగులోకి వస్తున్నాయి. రెండు రోజుల క్రితం పుష్ప సినిమాను మరిపించేలా ఓ వ్యక్తి చొక్కాలోపల ప్రత్యేకంగా కుట్టించిన జాకెట్‌లో రూ.20 లక్షల నగదు, 25 తులాల బంగారాన్ని తరలిస్తూ పట్టుబడిన విషయం మరువక ముందే.. అచ్చం అలాంటి ఘటనే వార్తల్లో నిలిచింది. గోపయ్య అనే వృద్ధుడు తెలంగాణ నుంచి అక్రమంగా మద్యాన్ని ఆంధ్రకు తరలిస్తూ పట్టుబ డ్డాడు. ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నందిగామలో చెక్‌పోస్టు వద్ద తెలంగాణ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఓ స్కూటర్‌ను పోలీసులు ఆపారు. గోపయ్య వ్యవహారశైలి అనుమానాస్పదంగా ఉండటంతో ఆ స్కూటర్‌ను తనిఖీ చేశారు. దీంతో అందులో తెలంగాణలో తయారైన మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. ఒక్కొక్కటిగా తీయగా మొత్తం వంద క్వార్టర్ బాటిళ్లు లభించాయి. కోదాడ నుంచి నందిగామకు తరలిస్తున్నట్లు గోపయ్య వెల్లడించారు. దీంతో బైకుతోపాటు మద్యం సీసాలను పోలీసులు సీజ్ చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మే 6న ఈసెట్ ప్రవేశ పరీక్ష ఒక్క నిమిషం నిబంధన అమలు

**హైదరాబాద్, నేటిధాత్రి:** టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్ష మే 6వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. పరీక్ష సమయానికి గంటన్నర ముందే ఎగ్జామ్ సెంటర్ల వద్దకు చేరుకోవాలని అభ్యర్థులకు అధికారులు సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. హాల్ టికెట్ తప్పనిసరిగా అధికారులకు చూపించాలని, ఆ తర్వాతే ఎగ్జామ్ హాల్‌లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు కింద ఆధార్ కార్డు, కాలేజీ ఐడీ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్టు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటిని చూపించాల్సి ఉంటుంది. క్యాలికు



లేటర్స్, లాగ్ టేబుల్స్, సెల్ ఫోన్లు, డిజిటల్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. ఈ పరీక్ష కోసం మొత్తం 99 కేంద్రాలను ఏర్పాటు చేయగా, తెలంగాణ జిల్లాల్లో 48, హైదరాబాద్ రిజీయన్‌లో 44, ఏపీలో 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 24,272 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.

# ఇంధన ట్యాంకర్ పేలి హైవేపై భారీగా మంటలు



**కనక్టికట్, నేటిధాత్రి:** అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలోని హైవేపై ఇంధన ట్యాంకర్ పేలింది. నార్వాక్‌లోని ఇంటర్‌స్టేట్-95లో ఈ ప్రమాదం జరిగింది. ఓ ఓవర్‌పాస్ వద్ద వాహనం ఢీకొనడంతో భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదం వల్ల న్యూ ఇంగ్లండ్, న్యూయార్క్ మధ్య ఉన్న రవాణా రోడ్డును మూసివేసినట్లు కనక్టికల్ గవర్నర్ నెడ్ లామోంట్ ప్రకటించారు. మూడు వాహనాలు ఢీకొనడం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఓ కారు అకస్మాత్తుగా లేన్లు మారడం.. మరో ట్రేలర్ ట్రక్కు.. ఇంధన ట్యాంకర్.. ఫెయిర్‌ఫీల్డ్ అవెన్యూ వద్ద ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన ఐ-95 రోడ్డుపై ప్రతి రోజు సుమారు లక్షా 60 వేల వాహనాలు తిరుగుతాయని గవర్నర్ లామంట్ తెలిపారు. ప్రమాదం తీవ్రంగా ఉన్న కారణంగా%ఔ% స్థానిక మార్కెట్లకు అందాల్సిన సరుకు రవాణా ఆలస్యం అవుతోందని, దాని వల్ల సప్లయ్ చెయిన్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తెలిపారు.

# భారత్, చైనాకు జెనోఫోబియా అందుకే ఆ దేశాల్లో ఆర్థిక ఒడిదొడుకులు



**వాషింగ్టన్, నేటిధాత్రి:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్, రష్యా, చైనా దేశాలపై విరుచుకుపడ్డారు. భారత్, చైనా, జపాన్, రష్యాలు 'జెనోఫోబిక్' (విదేశీయుల పట్ల విద్వేషం, భయం) దేశాలంటూ విమర్శించారు. భారత్ సహా ఆ దేశాలేవీ వలసదారులను ఆమోదించటం లేదని, దీంతో ఆ దేశాల ఆర్థిక అభివృద్ధిని 'జెనోఫోబియా' అడ్డుకుంటున్నదని అన్నారు. బుధవారం వాషింగ్టన్‌లో పార్టీ నిధుల సేకరణ కార్యక్రమం లో ఆయన ప్రసంగిస్తూ, 'చైనా ఆర్థికం దారుణంగా మారింది. జపాన్ అనేక ఇ బ్బందుల్లో ఉంది. భారత్, రష్యా ఆర్థిక సమస్యల్లో ఉన్నాయి? ఎందుకంటే వాటికి 'జెనోఫోబిక్' ఉంది కాబట్టి. వలసదారులను అంగీకరించటం లేదు. వలసదారులతోనే దేశం మరింత బలోపేతమవుతుంది' అని బైడెన్ చెప్పారు. 'అమెరికా వలసదారులకు ఆహ్వానం పలుకుతున్నది కాబట్టే, ఆర్థికంగా వృద్ధి సాధిస్తున్నది' అని ఆయన అన్నారు.

# తడిసి ముద్దైన బెంగళూరు సిటీ ఎండ నుంచి ఉపశమనం



**డేస్క్, నేటిధాత్రి:** దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఇలాంటి సమయంలో పలు చోట్ల వర్షం ఉపశమనాన్ని కలిగిస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో శుక్రవారం వర్షం పడింది. దీంతో సిలికాన్ సిటీ వర్షంతో తడిసిముద్దైంది. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడుతున్న నగరవాసులకు తాజాగా కురిసిన తేలికపాటి వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించినట్లైంది. గురువారం కూడా నగరంలో వర్షం పడింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను నగర ప్రజలు వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. 'బెంగళూరులో ఎట్టకేళకు వర్షం కురిసింది..', 'ఈ వర్షంతో ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం లభించింది' అంటూ వీడియోలకు క్యాప్షన్ ఇచ్చారు.

# మహారాష్ట్రలో కూలిన హెలికాప్టర్ శివసేన నేతకు తప్పిన ప్రమాదం



**రాయ్‌గడ్, నేటిధాత్రి:** మహారాష్ట్రలో ఓ ప్రైవేటు హెలికాప్టర్ కూలింది ఈ ఘటన రాయ్‌గడ్ జిల్లాలోని మహద్ పట్టణంలో జరిగింది. శివసేన డిప్యూటీ నేత సుష్మా అధారే ఆ హెలికాప్టర్‌లో ప్రయాణించాల్సి ఉంది. అయితే ఆ నేతను తీసుకు వెళ్లేందుకు వస్తున్న హెలికాప్టర్.. ల్యాండింగ్ సమయంలో కుప్పకూలింది. ల్యాండింగ్ జరుగుతున్నప్పుడు ఆ హెలికాప్టర్ అటూ ఇటూ ఊగింది. బ్యాలెన్స్ తప్పింది. ఆహెలికాప్టర్‌ను అదుపు చేసేందుకు పైలెట్ ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది. ఖాళీ మైదానంలో ఆ హెలికాప్టర్ ఒక్కసారిగా భారీ శబ్ధం చేస్తూ కూలింది. ఆ ప్రాంతం నుంచి దుమ్ము లేచింది. కూలుతున్న సమయంలో ఆ హెలికాప్టర్ నుంచి పైలెట్ కిందకు దూకాడు. అయితే అతను ప్రాణాలతో ఉన్నట్లు తెలిసింది. వైట్ అండ్ బ్లూ కలర్‌లో ఉన్న రోటరీ వింగర్ హెలికాప్టర్ ప్రమాదంలో పూర్తిగా ధ్వంసమైంది. పోలీసులు, రెస్క్యూ బృందాలను ఆ ప్రదేశానికి వెంటనే చేరుకున్నారు. శివసేన లీడర్ సుష్మా అధారే.. కారులో ప్రచారం కోసం బయలుదేరి వెళ్లారు.

# ఏంటీ క్లోరోపిక్రిన్

## రష్యా ఆ రసాయనాన్ని ఎందుకు వాడుతోంది?

**మాస్కో, నేటిధాత్రి:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో సైన్యాన్ని తరివేందుకు రష్యా రసాయనాలను వాడుతున్నట్లు అమెరికా ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే క్లోరోపిక్రిన్ అనే రసాయనాన్ని రష్యా వాడుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఉక్రెయిన్ దళాల్ని తరివేందుకు ఈ కెమికల్‌ను వాడుతున్నారు. నైట్రోక్లోరోఫామ్ అనే రసాయనంతో ఉక్రెయిన్ దళాలను కీలక స్థావరాల నుంచి తరుముతున్నారని, యుద్ధరంగంలో వ్యూహాత్మక పైచేయి సాధించాలన్న ఉద్దేశంతో రష్యా ఆ ప్రయత్నాలు చేస్తున్నది.

### ఏంటీ క్లోరోపిక్రిన్..

క్లోరోపిక్రిన్‌ను ఎక్కువగా ఓ క్రిమిసంహారకంగా వాడుతారు. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో దీన్ని ఓ జీవాయుధంగా వాడారు. సైనికుల్ని



గాయ పరిచేందుకు .. నూనె లాంటి జిగురు పదార్థమైన క్లోరోపిక్రిన్‌ను వాడేవారు. వాయు రూపంలో ఉండే క్లోరోపిక్రిన్.. చాలా విషపూరితమైంది. ఆ వాయువు వల్ల కండ్లలో నీళ్లు రావడం, మంట మండడం జరుగుతుంది. చర్మం కూడా మండుతుంది. ఊపిరి తిత్తులపై కూడా ప్రభావం ఉంటుంది. పెద్ద మొత్తంలో ఆ వాయువును పీల్చితే, దాని వల్ల వాంతులు, మగత వస్తుంది. ఒకవేళ క్లోరోపిక్రిన్ దాడి జరిగితే, ఆ సమయంలో సైనికుడి వద్ద గ్యాస్ మాస్క్ ఉండాల్సిందే. లేదంటే అతను చాలా వరకు ఊపిరి సమస్యతో బాధపడే అవకాశాలు ఉన్నాయి.

# పీవోకేలో ఘోర రోడ్డు ప్రమాదం 20 మంది దుర్మరణం

**డేస్క్, నేటిధాత్రి:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గిల్గిట్ బాల్టిస్థాన్ ఏరియాలోని దియామెర్ జిల్లాలో 41 మందితో ఇరుకైన కొండ మార్గంలో వెళ్తున్న బస్సు అదుపుతప్పి లోయలో పడింది. కారాకోరమ్ రహదారిపై యశోఖాల్ ఏరియాలో శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటలకు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో 20 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 21 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం గురించి సమాచారం




అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు.

# ఇద్దరి మరణానికి కారణమైన పార్శిల్ బాంబు వెనుక

**అహ్మదాబాద్, నేటిధాత్రి:** ఇద్దరి మరణానికి కారణమైన పార్శిల్ బాంబు వెనుక ఒక తప్పుడు వ్యవహారం ఉందని పోలీసులు తేల్చారు. మృతుడి భార్యతో అక్రమ సంబంధం ఉన్న వ్యక్తి టేప్ రికార్డర్‌ను పోలిన పార్శిల్ బాంబును ఆ ఇంటికి పంపాడని వెల్లడించారు. గుజరాత్‌లోని వడాలిలో గురువారం మధ్యాహ్నం ఒక ఇంట్లో పార్శిల్ బాంబు పేలింది. కూలీ అయిన 32 ఏళ్ల జీతూభాయ్ హీరాభాయ్ వంజర, అతడి కుమార్తె అయిన 12 ఏళ్ల భూమిక ఈ సంఘటనలో మరణించారు. 9, 10 ఏళ్ల వయసున్న మరో ఇద్దరు కుమార్తెలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో వారు చికిత్స పొందుతున్నారు. కాగా, స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరిపారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఒక ఆటో డ్రైవర్ ఆ పార్శిల్‌ను ఆ ఇంటికి డెలివరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆటో



డ్రైవర్ స్టేట్‌మెంట్ ఆధారంగా నిందితుడైన 31 ఏళ్ల జయంతిభాయ్ బాలుసింగ్ వంజరను అరెస్ట్ చేశారు. పోలీసులు అతడ్ని ప్రశ్నించగా తన మాజీ ప్రియురాలిని జీతూభాయ్ పెళ్లి చేసుకోవడం ఇష్టం లేకపోవడంతో అతడ్ని చంపేందుకు కుట్ర పన్నినట్లు తెలిపాడు. టేప్ రికార్డ్‌ను పోలిన పార్సిల్ బాంబును జీతూభాయ్ ఇంటికి పంపినట్లు చెప్పాడు. మరోవైపు ఈ పార్శిల్ బాంబును తయారు చేసేందుకు జయంతిభాయ్ రాజస్థాన్‌కు వెళ్లాడని పోలీసులు తెలిపారు. జిలాటిన్ స్టిక్స్, డిటోనేటర్‌ను ఉపయోగించినట్లు చెప్పారు. పార్శిల్‌ను తెరిచిన జీతూభాయ్, అతడి కుమార్తెలు టేప్ రికార్డర్ ప్లగ్‌ను కరెంట్ సాకెట్‌లో పెట్టి స్విచ్ వేయడంతో అది పేలిందని వెల్లడించారు. ఆ సమయంలో జీతూభాయ్ భార్య ఇంట్లో లేదని పోలీసులు తెలిపారు. పార్శిల్ బాంబు కుట్రలో ఆమె ప్రమేయంతోపాటు ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# జీలం ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపులు



**డేస్క్, నేటిధాత్రి:** జీలం ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. రైలులో బాంబు పెట్టినట్లు ఓ ప్రయాణికుడు తెలిపినట్లు భోపాల్ రైల్వే డివిజన్ తెలిపింది. దీంతో అప్రమత్తమైన రైల్వే అధికారులు తనిఖీలు చేపట్టగా.. ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. అయితే, బాంబు బెదిరింపుతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పూణె నుంచి జమ్మూతావికి వెళ్తున్న 11077 జీలం ఎక్స్‌ప్రెస్ రైలు స్లీపర్ కోచ్‌లో బాంబు ఉన్నట్లు ఓ ప్రయాణికుడు రైల్వే అధికారులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు రైలు భోపాల్‌లోని రాణి కమలపాటి రైల్వే స్టేషన్‌కు చేరుకోగానే.. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌తోపాటు జీఆర్‌పీఎఫ్, ఆర్పీఎఫ్ సిబ్బంది గంటపాటు రైలంతా జల్లెడపట్టారు. అయితే, తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ, పేలుడు పదార్థాలూ కనిపించలేదు. దీంతో కాసేపటికి రైలు అక్కడి నుంచి బయలుదేరి వెళ్లిపోయింది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు.. బాంబు గురించి సమాచారం ఇచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. అతడి మానసిక పరిస్థితి బాగోలేదని తెలుస్తోంది. దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. మొన్నికి మొన్న దేశ రాజధాని ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో సుమారు 100 పాఠశాలలకు ఒకేసారి బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ ఢిల్లీలో పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. అంతేకాదు, చెన్నై, ముంబైలోని పలు పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వచ్చాయి. పోలీసులు తనిఖీలు చేపట్టగా ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. దీంతో అది నకిలీ బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు అప్పట్లోనే వెల్లడించారు. అంతేకాదు, పలు విమానాశ్రయాలకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఇలా దేశంలోని పలు పాఠశాలలు, ప్రముఖ సంస్థలకు ఒకదాని తర్వాత ఒకటి వరుస బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది.

ఆరోగ్య ధాత్రి

# మెడ నొప్పిని న్యాచురల్ గా తగ్గించే 11 హోం రెమెడీస్



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన శరీరానికి అతి ముఖ్యమైన అవయం మెడ, మెడ శరీరంలోని ఇతర అవయవాలు పనిచేయడానికి కదలికలకు మెడ ఉపయోగపడుతుంది. శరీరం ఆరోగ్యంగా పనిచేయడానికి, కదలికలకు సహాయపడుతుంది.మెడనొప్పి ఉన్నప్పుడు, తలను ఇటు అటు తిప్పడానికి కష్టం అవుతుంది. అంతే కాదు, ఇక ఆ నొప్పి తగ్గే వరకూ ఆ నొప్పి అలాగే ఉండి, రోజంతా పనులు చేసుకోనివ్వకుండా అసౌకర్యానికి గురిచేస్తుంది.మెడనొప్పి ఉన్నప్పుడు నొప్పి మెడ చుట్టూ ఉంటుంది. ముఖ్యంగా మెడ కండరాలు, భుజాల చుట్టూ ఏర్పడుతుంది. ఇది తలనొప్పి, తిమ్మిర్లు, టింగ్లింగ్ సెన్సేషన్, స్టిఫ్ నెస్, ఆహారం నమలడానికి, తినడానికి, మ్రింగడానికి కష్టంగా ఉంటుంది. వాపు ఇబ్బంది కలిగిస్తుంది.మెడనొప్పికి ముఖ్య కారణం మజిల్ టెన్షన్, మజిల్ స్ట్రెయిన్, కూర్చొనే భంగిమ సరిగా లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం. నిద్రించే భంగిమ కూడా సరిగా లేకపోవడం, వ్యాయామం చేసే సమయంలో మెడ కండరాలు పట్టడం.ఇంకా పోషకాహార లోపం, మెడ గాయం అవ్వడం, నరాలపై ఒత్తిడి, సర్వికల్ స్పాండిలోసిస్ మొదలగు ఇతర కారణాలు కూడా ఉన్నాయి.కారణం ఏదైనా, మెడనొప్పిని వెంటనే చికిత్సనందివ్వకపోతే పరిస్థితి మంత తీవ్రం అవుతుంది. మెడనొప్పి నుండి తక్షణ ఉపశమనం పొందడానికి ఇక్కడ కొన్ని న్యాచురల్ హోం రెమెడీస్ ఉన్నాయి. అవేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం..1. ఐస్ ప్యాక్మెడనొప్పి ఉన్నప్పుడు ఐస్ ప్యాక్ కొంత వరకూ ఉపశమనం కలిగిస్తుంది. కోల్డ్ కంప్రెసర్ ఇన్ఫ్లమేషన్ తగ్గించి, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఒక టవల్లో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసి చుట్టి, మెడకు అప్లై చేసి 15 నిముషాలు అలాగే ఉండాలి, తర్వాత రెండు మూడు గంటకొకసారి ఇలా చేస్తే నొప్పి నుండి త్వరగా ఉపశమనం కలుగుతుంది.2. ఎప్సమ్ సాల్ట్ఎప్సమ్ సాల్ట్ కలిపిన నీటితో స్నానం చేయడం వల్ల మజిల్ టెన్షన్ తగ్గుతుంది, స్ట్రెస్, తగ్గి, మెడ నొప్పి నుండి తక్షణ ఉపశమనం కలుగుతుంది. ఎప్సమ్ సల్ఫేట్ లో మెగ్నీషియం సాల్ట్ అధికంగా ఉండటం వల్ల ఇది న్యాచురల్ మజిల్ రిలాక్సెంట్ గా పనిచేస్తుంది, వాపు, నొప్పిని తగ్గిస్తుంది.రెండు కప్పుల ఎప్సమ్ సాల్ట్ ను స్నానం చేసే నీటిలో కలపాలి. ఈ నీటితో మెడకు కాపడం కూడా పెట్టుకోవచ్చు. ఈ పద్దతిని రోజూ నొప్పి తగ్గే వరకూ రిపీట్ చేయవచ్చు.3. హైడ్రో థెరఫీమెడనొప్పి తగ్గించుకోవడానికి హైడ్రోథెరఫీ చాలా ఎఫెక్టివ్ రెమెడీ. ఈ పద్దతిని ఇంట్లోనే చేసుకోవచ్చు. నీటిని ఫోర్స్ గా మెడ మీద వదలడం వల్ల నొప్పి తగ్గుతుంది. కండరాల సలుపు తగ్గుతుంది.వేడి నీటిని మెడ మీద పోసుకుని 30-60 సెకండ్స్ తర్వాత చల్లనీటినీ పోసుకోవాలి. లేదా మొదట వార్మ్ కంప్రెసర్, తర్వాత కోల్డ్ కంప్రెసర్ ను ఉపయోగించాలి.4. యాపిల్ సైడర్ వెనిగర్యాపిల్ సైడర్ వెనిగర్ లో పవర్ ఫుల్ యాంటీఆక్సిడెంట్స్ మరియు యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలుంటాయి. ఇవి మెడనొప్పిని ఎఫెక్టివ్ గా తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ ను గోరువెచ్చని నీటిలో వేసి అందులో కాటన్ టవల్ డిప్ చేసి నెక్ మీద అప్లై చేయాలి. కొన్ని గంటలు పాటు టవల్ ను అలాగే ఉంచాలి. రోజుకు రెండు సార్లు ఇలా చేస్తే మెడనొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది.5. మెడ వ్యాయామాలుకొన్ని చిన్న పాటి వ్యాయామాలు చేయడం వల్ల మెడనొప్పిని ఎఫెక్టివ్ గా తగ్గించుకోవచ్చు. వ్యాయామం చేయడానికి ముందు కొద్దిగా వేడిగా కాపడం పెట్టుకోవాలి.మొదట సర్క్యులర్ మోషన్ లో మెడను తిప్పాలి, క్లాక్ వైజ్ మరియు యాంటీక్లాక్ వైజ్ లా మెడను తిప్పాలి. తర్వాత పైకి క్రిందికి స్ట్రెచ్ చేయడం వల్ల మజిల్స్ స్ట్రెచ్ అవుతాయి. అలాగే కుడివైపుకు, ఎడమవైపుకు కూడా తలను అటు, ఇటు తిప్పాలి.6. ల్యావెండర్ ఆయిల్వేగంగా నొప్పి తగ్గించుకోవడానికి ల్యావెండర్ నూనెను ఉపయోగిస్తుంటారు. మసాజ్ తెరఫీకి ఈ నూనెను ఉపయోగించడం చాలా మంచిది. కొద్దిగా ల్యావెండర్ నూనెను మెడకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. పది నిముషాలు మసాజ్ చేసి, తర్వాత అలాగే వదిలేయాలి.7. మసాజ్ థెరఫీవార్మ్ మసాజ్ థెరఫీ బాడీపెయిన్స్ ను తగ్గిస్తుంది. అలాగే మెడదగ్గర కూడా సున్నితమైన మసాజ్ చేయడం వల్ల ఆ ప్రదేశంలో రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఒక టేబుల్ స్పూన్ ఆవనూనె లేదా కొబ్బరి నూనెను వేసి వేడి చేసి, మెడకు అప్లై చేసి మసాజ్ చేయాలి. కొన్ని నిముషాల పాటు సర్క్యులర్ మోషన్ లో మర్ధన చేయాలి. 8. పసుపుపసుపులో యాంటీఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి మెడనొప్పిని తగ్గిస్తాయి. పసుపు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది, దాంతే నొప్పి త్వరగా తగ్గుతుంది.ఒక టీస్పూన్ పసుపును ఒక గ్లాసు వేడి పాలలో వేసి, బాగా మిక్స్ చేయాలి. అలాగే కొద్దిగా తేనె కూడా కలిపి రోజుకు రెండు సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది.9. అల్లంఅల్లం న్యాచురల్ యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగినది, ఇది సర్క్యులేషన్ మరియు రక్తప్రసరణనుమెరుగుపరుస్తుంది. దాంతో మెడనొప్పి, వాపు తగ్గతుంది.కొద్ది అల్లంను కట్ చేసి ఒక కప్పు నీటిలో వేసి వేడి చేయాలి. 10 నిముషాలు ఉడికిన తర్వాత వడగట్టి, తేనె కలిపి రోజులో రెండుమూడు సార్లు తాగాలి.10. కేయాన్ పెప్పర్కేయాన్ పెప్పర్ లో క్యాప్ససిన్ అధికంగా ఉంటుంది. ఇందులో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు, అనాల్జిక్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి.ఇది మెడనొప్పిని ఎఫెక్టివ్ గా తగ్గిస్తుంది.

ఒక టీస్పూన్ కేయాన్ పెప్పర్ పౌడర్ ను రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ తో కలపాలి. దీన్ని బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని నేరుగా మెడకు అప్లై చేయాలి. రోజులో రెండు మూడు సార్లు ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.11. బ్లాక్ స్ట్రాప్ మొలాసెస్పోషకాల లోపం వల్ల కూడా మెడనొప్పి వస్తుంది. ముఖ్యంగా క్యాల్షియం లోపం మరియు పొటాషియం లోపం ఉన్నప్పుడు మెడనొప్పి వస్తుంది. బ్లాక్ స్ట్రాప్ మొలాసిస్ బెస్ట్ రెమెడీ. ఇందులో క్యాల్షియం, పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది మజిల్ మరియు జాయింట్స్ ను స్ట్రాంగ్ గా మార్చుతుంది. ఒక టేబుల్ స్పూన్ బ్లాక్ స్ట్రాప్ మొలాసిస్ ను ఒక గ్లాస్ వార్మ్ వాటర్ లో కలపాలి. దీన్ని రోజుకు రెండు సార్లు తాగితే మెడనొప్పి నుండి తక్షణ ఉపశమనం కలుగుతుంది.

# గర్భాశయం, అండాశయం ఆరోగ్యంగా ఉండాలంటే ఈ హెల్తీ ఫుడ్స్ తినాల్సిందే



హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మహిళల శరీరంలో యూట్రస్ (గర్భశాయం )ఒక ముక్యమైన అవయవం.ఇది స్త్రీలో ప్రత్యుత్పత్తి వ్యవస్థకు ఉపయోగపడుతుంది. గర్భాశయం పిండం ఏర్పడిన తర్వాత పిండానికి రక్షణగా, పిండం ఎదుగుదలకు సహాయపడుతుంది. కాబట్టి, ఆరోగ్యకరమైన యూట్రస్ మరియు ఓవరీస్ రెండూ ఆరోగ్యకరమైన ప్రెగ్నెన్సీకి అవసరం అవుతుంది.అయితే గర్భశయం మరియు ఓవరీలు రెండూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా గర్బం పొందడం సులభం అవుతుంది. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఫైబ్రాయిడ్స్, మరియు ఎండోమెట్రియోసిస్ మొదలగునివి గర్భాశయం మీద ప్రభావం చూపుతాయి. ఇటువంటి అసాధరణ సమస్యలను నివారించడానికి న్యాచురల్ గానే చికిత్సను అందించాలి. అందుకోసం కొన్నిప్రత్యేకమైన ఆహారాలను తీసుకోవాలి.గర్భశయంతో పాటు, ఓవరీస్ కూడా ఆరోగ్యంగా ఉండటానికి ప్రత్యేమైన న్యూట్రీషియన్స్ అవసరం అవుతాయి. రీప్రొడక్టివ్ సిస్టమ్ ఆరోగ్యంగా ఉండాలంటే, విటమిన్ డి, యాంటీ ఆక్సిడెంట్స్, ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉండే ఆహారాలు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి గర్భాశయంతో పాటు, ఓవరీస్ కూడా ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతాయి.యూట్రస్ తో పాటు, ఓవరీస్ కూడా ఆరోగ్యంగా ఉండటానికి ఎలాంటి ఆహారాలు తీసుకోవాలో చూద్దాం...1. ఫైబర్ రిచ్ ఫుడ్స్ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల శరీరంలో టాక్సిన్స్ తొలగిపోతాయి. హైఫైబర్ డైట్ శరీరంలో ఎక్సెస్ ఈస్ట్రోజెన్ నివారిస్తుంది.దాంతో యుటేరియన్ ఫైబ్రాయిడ్స్ ఏర్పడకుండా చేస్తుంది. బీన్స్, లెగ్యూమ్స్, వెజిటేబుల్స్, ఫ్రూట్స్, త్రుణధాన్యాలు మొదలగునవి రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.2. వెజిటేబుల్స్గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ లో క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫైబ్రాయిడ్ ట్యూమర్స్ ను ఆలస్యం చేస్తాయి. కాబట్టి, రోజువారి ఆహారాల్లో లెగ్యూమ్స్, క్యాబేజ్, బ్రొకోలీ, వంటి వెజిటేబుల్స్ చేర్చాలి. 3. పండ్లురెగ్యులర్ డైట్ లో పండ్లు చేర్చుకోవాలి. పండ్లలో ఉండే విటమిన్ సి, బయోఫ్లెవనాయిడ్స్ యూట్రస్ లో ఫైబ్రాయిడ్స్ పెరగకుండా చేస్తాయి. పండ్లు ఈస్ట్రోజెన్ లెవల్స్ ను నార్మల్ చేసి, ఓవేరియన్ క్యాన్సర్ ను నివారిస్తుంది. ఇది ప్రత్యుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.రెగ్యులర్ గా పెరుగు, చీజ్, పాలు, బట్టర్, వంటిడైరీ ప్రొడక్ట్స్ తీసుకోవడం వల్ల యూట్రస్ ఆరోగ్యగా ఉంటుంది. ఎందుకంటే, డైరీ ప్రొడక్ట్స్ లో క్యాల్షియం, విటమిన్ డి ఎక్కువగా ఉన్నాయి. క్యాల్షియం, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇవి యుటేరియన్ ఫైబ్రాయిడ్ ను దూరం చేస్తుంది.5. గ్రీన్ టీగ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. ఇవి గర్భాశయాన్ని హెల్తీగా ఉంచుతాయి. ఓవరీస్ లో ఫైబ్రాయిడ్స్ లేకుండా చేస్తాయి, యుటేరియన్ ఫైబ్రాయిడ్స్ ను నివారించుకోవడానికి గ్రీన్ టీ ని రోజూ 8 వారాలు తీసుకుంటే ఫైబ్రాయిడ్స్ తగ్గుతాయి. 6. ఫిష్చేపలలో మకరెల్, సాల్మ వంటి చేపలను తీసుకోవడం వల్ల ఓమేగా 3 ఫ్యాటీయాసిడ్స్ మరియు ఇతర న్యూట్రీషియన్స్ ఉంటాయి. ఇవి పోస్టోగ్లాడిన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. మహిళ శరీరంలో పోస్టో గ్లాడిన్ హార్మోన్ యూట్రస్ సమస్యకు కారణం అవుతుంది.7. నిమ్మనిమ్మలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది వ్యాధినిరోధకతను పెంచుతుంది, విటమిన్ సి యూట్రస్ వ్యాధినిరోధకతను కూడా పెంచుతుంది. యూట్రస్ లో అనవసరమైన బ్యాక్టీరియాను నివారిస్తుంది. ఓవరీస్, యూట్రస్ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.8. గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ఆకుకూరలు, కొలరాడో, గ్రీన్స్ , ఆకుకూరలు యూట్రస్ లో ఆల్కలైన్ ను బ్యాలెన్స్ చేస్తుంది. ఇది యూట్రస్, ఓవరీస్ కు కావల్సిన న్యూట్రీషియన్స్ ను , ఫోలిక్ యాసిడ్ ను అందిస్తాయి, దాంతో హెల్తీ బేబిని పొందుతారు.

9. నట్స్నట్స్ మరియు సీడ్స్ హార్మోనుల ఉత్పత్తికి సహాయపడుతుంది. బాదం, ఫ్లాక్స్ సీడ్స్, జీడిపప్పు వంటి నట్స్ లో ఓమేగా 3 ఫ్యాటీయాసిడ్స్ అధికంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఎక్కువ. ఓమేగా 3 ఫ్యాటీయాసిడ్స్ ఫైబ్రాయిడ్స్ ను తొలగించి, యూటేరియన్ క్యాన్సర్ ను నివారిస్తుంది. 10. ఆముదంఆముదం నూనెను వివిధ రకాలుగా ఉపయోగిస్తుంటారు. బ్యూటీకోసం, ఆరోగ్యం కోసం ఉపయోగిస్తుంటారు. ఇది ఓవేరియన్ సిస్ట్ ను కూడా నివారిస్తుంది. యూట్రస్ ఫైబ్రాయిడ్స్ ను కూడా నివారిస్తుంది. ఇందులో ఉండే రీకొలోనిక్ యాసిడ్ వ్యాధినిరోధకశక్తిని పెంచుతుంది.11. బెర్రీస్బెర్రీస్ లో పవర్ ఫుల్ యాంటీఆక్సిడెంట్స్ అధికంగా ఉన్నాయి. ఇవి ఓవరీస్ ను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫీరాడికల్స్ ను నివారిస్తుంది. బెర్రీస్ ఒక సూపర్ ఫుడ్స్, ఓబరీ యూట్రస్ కండీషన్ ను మెరుగుపరుస్తుంది. కాబట్టి, వీరు సలాడ్స్, స్మూతీస్ లో జోడించవచ్చు.

# మొటిమలను చిదమడం వంటి ఈ స్కిన్ కేర్ మిస్టేక్స్ ని మీరు అవాయిడ్ చేయాలి

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): చర్మ సంరక్షణకు సంబంధించి మనకు తెలియకుండానే మనం అనేక పొరపాట్లు చేస్తూ ఉంటాము. ఈ స్కిన్ కేర్ మిస్టేక్స్ ని సులభంగానే అవాయిడ్ చేయవచ్చు.కొన్ని స్కిన్ కేర్ మిస్టేక్స్ అనేవి సాధారణంగా జరిగేవి మరికొన్ని కావాలని చేసుకునేవి. అటువంటి కొన్ని స్కిన్ కేర్ మిస్టేక్స్ ని మనం చేయకుండా ఉండలేము. ఇటువంటి స్కిన్ కేర్ మిస్టేక్స్ ని మనం నిరోధిస్తే మన చర్మం మరింత ఆరోగ్యంగా మారుతుందని మీకు తెలుసా?ఈ రోజు మీ సౌలభ్యం కోసం అటువంటి మిస్టేక్స్ తో కూడిన జాబితాను ఈ ఆర్టికల్ లో పొందుపరిచాము. వీటిని చదివి మీరు ఆ మిస్టేక్స్ ని అవాయిడ్ చేయడం ద్వారా చర్మాన్ని మరింతగా సంరక్షించుకోవచ్చు. కాబట్టి, ఈ మిస్టేక్స్ ని చేయడం మాని మీ చర్మానికి తగిన సంరక్షణని అందించండి.స్కిన్ కేర్ విషయంలో ఈ చెడు అలవాట్లని మానుకోవడం ద్వారా ముందుగానే వచ్చే ఏజింగ్ లక్షణాలని అరికట్టవచ్చని మీకు తెలుసా? ముందుగానే ఏజింగ్ లక్షణాలు కనిపించాలని ఎవరు కోరుకుంటారు? చర్మం మరింత యవ్వనంగా ఉండేందుకు రకరకాల ప్రోడక్ట్స్ ని అలాగే హోమ్ రెమెడీస్ ని వాడడంతో పాటు ఈ మిస్టేక్స్ ని అవాయిడ్ చేస్తే అందమైన చర్మం మీ సొంతం.చికిత్స కంటే నివారణ ముఖ్యమన్న సూక్తిని గుర్తించి స్కిన్ కేర్ విషయంలో మీరు చేస్తున్న ఈ పొరపాట్లను సరిదిద్దుకోండి. తద్వారా, చర్మ సౌందర్యాన్ని సంరక్షించుకోండి.1. మొటిమలను నలపడం లేదా చిదమడం:మొటిమలనగానే కొందరిలో ఆందోళన అధికమవుతుంది. మొటిమలను చిదిమే వరకూ వారికి నిద్రపట్టదు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవుతుందని వారు నమ్ముతారు. అయితే, మొటిమలను నలపడం వలన మొటిమల చారలు అలాగే ముఖంపై నిలిచిపోతాయి.2. వేడినీటిని చర్మ సంరక్షణకు వాడటం:చల్లటి వాతావరణంలో ఈ పొరపాటును చర్మ సంరక్షణలో భాగంగా చేస్తారు. వేడినీటితో చర్మాన్ని కడగటం వలన చర్మరంధ్రాలు తెరుచుకుంటాయి. ఆ



విధంగా మరింత దుమ్ము చర్మం లోపలికి పేరుకుంటుంది. దుమ్మూ ధూళితో చర్మ రంధ్రాలు మూసుకుంటాయి. ఇందుకు బదులుగా గోరువెచ్చటి నీటితో చర్మాన్ని శుభ్రంచేసుకుని ఆ తరువాత చల్లటి నీటిని వాడితే చర్మరంధ్రాలు మూసుకుంటాయి.3. ముఖాన్ని తరచూ టచ్ చేస్తూ ఉండటంతరచూ ముఖాన్ని టచ్ చేయడం ద్వారా మీ చేతులలోంచి క్రిములు ముఖంపైకి బదిలీ అవుతాయి. ఈ విధంగా మొటిమల సమస్య మరింత పెరుగుతుంది.4. చర్మంపై ఎక్కువ ఒత్తిడి కలిగించడం:ఈ పొరపాటు నిద్రలో జరుగుతుంది. సరైన విధంగా నిద్రపోకపోవటం, చర్మంపై ఒత్తిడి పడేలా నిద్రపోవటం వంటివి చర్మాన్ని సాగదీసి ఏజింగ్ లక్షణాలు త్వరగా కనిపించేలా చేస్తాయి. ఇది, సాధారణంగా జరిగే స్కిన్ కేర్ మిస్టేక్.5. టోనింగ్ చేసుకోకపోవడం:ముఖాన్ని కడిగిన ప్రతిసారి టోనింగ్ చేసుకోవాలి. తద్వారా, కోల్పోయిన పిహెచ్ లెవెల్స్ మళ్ళీ సాధారణ స్థాయికి చేరుకుంటాయి. అలాగే, పెద్దగా ఉన్న పోర్స్ చిన్నగా మారతాయి.6. ఆయిలీ స్కిన్ పై మాయిశ్చరైజర్ ను అవాయిడ్ చేయడం:ఆయిలీ స్కిన్ కలిగిన వారు మాయిశ్చరైజర్ వాడనవసరం లేదని మీరు భావించవచ్చు. అయితే, మీ అభిప్రాయం తప్పు. మీ చర్మం పొడిగా మారినప్పుడు మొటిమల సమస్య మరింతగా ఎదురవుతుంది. కాబట్టి, ఆయిలీ స్కిన్ కలిగిన వారు కూడా తగినంత మాయిశ్చరైజర్ ని అప్లై చేయాలి.

# తెరుచుకున్న చర్మగ్రంథులను మూయటానికి సహజంగా ఇంటిలోనే చేసుకునే 2 పదార్థాల ఫేస్ ప్యాక్ లు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): తెరుచుకున్న చర్మరంధ్రాల సమస్యను చాలా మంది స్త్రీలు పెద్ద తలనొప్పి అయిన బ్యూటీ సమస్యగా భావిస్తారు. ఈ స్థితి ఇతర సమస్యలైన భరించలేని, చూడటానికి బాగోని మొటిమలు, బ్లాక్ హెడ్స్ వంటి వాటికి దారితీయవచ్చు.తెరుచుకున్న చర్మరంధ్రాల సమస్య ఉన్నవారు తరచుగా చర్మం రంగు సమంగా లేదని, పాలిపోయిందని మరియు జిడ్డు ఎక్కువయిందనే సమస్యలు చెప్తారు. దీని వలన మీ చర్మం ఇన్ఫెక్షన్ కి దారితీసే బ్యాక్టీరియాకి అడ్డాగా మారి, మురికి మరియు కలుషితాలు కూడా మొహంపై పేరుకుపోతాయి.మీ పూర్తి ఆరోగ్యానికి మరియు అందానికి కూడా ఈ తెరుచుకున్న చర్మగ్రంథులు మూసుకోబడాలని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మరియు ఇది జరగటానికి మేటి విధానం వారానికి ఒకసారి మీ ముఖంపై చర్మాన్ని ఫేస్ ప్యాక్ లతో చికిత్స చేయటం.ముఖ్యంగా, షాపుల్లో కొన్న ఫేస్ ప్యాక్ లకన్నా ఇంటిలో సహజ పదార్థాలతో చేసిన ఫేస్ ప్యాక్ లే ఎక్కువ ప్రభావం చూపిస్తాయని భావిస్తారు. ఈ రోజు, బోల్డ్ స్కైలో మేము ఇంటిలోనే సులువుగా చేసుకునే డిఐవై ఫేస్ ప్యాక్ లను మీకు అందిస్తున్నాం, వీటితో మీ చర్మరంధ్రాలు మూసుకుని, అన్ని సమయాల్లో మీ చర్మం మేటిగా కన్పిస్తుంది.ఈ కింద సూచించిన అన్ని ప్యాక్ లలో వాడిన పదార్థాలలో యాంటి బ్యాక్టీరియా లక్షణాలు మరియు శక్తివంతమైన యాంటి ఆక్సిడెంట్లతో చర్మరంధ్రాలు తెరుచుకునే సమస్యను గతంగా మార్చేస్తాయి.తెరుచుకున్న చర్మగ్రంథులను మూయటాని న్యాచురల్ ఫేస్ ప్యాక్స్ గుడ్డు తెల్లసొన మరియు నిమ్మరసం ప్యాక్-ఒక గుడ్డు తెల్లసొన మరియు 1చెంచా నిమ్మరసాన్ని ఒక బౌల్ లో మిశ్రమంలా కలపండి. -ఈ ప్యాక్ ను మీ మొహం మరియు మెడకి పట్టించండి. -ఈ ప్యాక్ ను 15-20 నిమిషాల పాటు ఉండనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయండి. తెరుచుకున్న చర్మగ్రంథులను మూయటాని న్యాచురల్ ఫేస్ ప్యాక్స్ వంటసోడా మరియు ఆలోవెరా జెల్ ప్యాక్-ఈ మిశ్రమాన్ని అరచెంచా వంటసోడా మరియు 1 చెంచా ఆలొవెరా జెల్ తో తయారుచేయండి. -ఈ ప్యాక్ ను మీ ముఖంపై పట్టించి 10 నిమిషాలు అలానే ఉండనివ్వండి. -గోరువెచ్చని నీటితో కడిగాక మెరుగైన ఫలితాల కోసం టోనర్ స్ప్రే చేసుకోండి.ముల్తానీ మట్టి మరియు ఆలివ్ నూనె ప్యాక్-ఈ ఫేస్ ప్యాక్ ను అరచెంచా ముల్తానీ మట్టి మరియు 2చెంచాల ఆలివ్ నూనెతో కలపండి. -వచ్చిన మిశ్రమాన్ని పల్చటి పొరగా మొహానికి పట్టించండి. -10నిమిషాల పాటు ఎండనిచ్చి గోరువెచ్చని నీటితో కడిగేయండి.దోసకాయ మరియు యాపిల్ సిడర్ వెనిగర్ ప్యాక్-దోసకాయ ముక్కను తురిమి 4-5చుక్కల యాపిల్ సిడర్ వెనిగర్ తో కలపండి. -ఈ ప్యాక్ ను మీ మొహంపై రాసి 5-10 నిమిషాల పాటు ఎండనివ్వండి. -అయిపోయాక, గోరువెచ్చని నీటితో మొహం



కడుక్కోండి.అరటిపండు మరియు బాదం నూనె ప్యాక్-పండిన అరటిపండు గుజ్జు మరియు 1చెంచా బాదం నూనెతో కలపండి. -ముఖంపై ఈ మిశ్రమాన్ని సమంగాపట్టించండి. -15నిమిషాలు అలా వదిలేసాక గోరువెచ్చని నీరుతో మొహం కడుక్కోండి. గంధపు పొడి మరియు రోజ్ వాటర్ ప్యాక్-అరచెంచా గంధపు పొడిని 2చెంచాల రోజ్ వాటర్ తో కలపండి. -ఈ పదార్థాలను మెత్తటి పేస్టులా తయారుచేయండి. -మీ ముఖంపై ఈ ప్యాక్ ను రాసుకోండి. -10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీరుతో కడిగేయండి.ఓట్ మీల్ మరియు కొబ్బరినూనె ప్యాక్-1చెంచా వండిన ఓట్ మీల్ మరియు 2 చెంచాల కొబ్బరి నూనెను కలపండి. -ఈ పేస్టును ముఖమంతా పట్టించి 15-20 నిమిషాల పాటు ఉండనివ్వండి. -తేలికపాటి ఫేస్ వాష్ మరియు గోరువెచ్చని నీరుతో కడిగేయండి.పెరుగు మరియు బ్రౌన్ సుగర్ ప్యాక్-2చెంచాల పెరుగు మరియు 1చెంచా బ్రౌన్ సుగర్ తో కలపండి. -ఈ మిశ్రమాన్ని మీ ముఖమంతా పట్టించి 10 నిమిషాలు ఉండనివ్వండి. -అయిపోయాక గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోండి.పసుపు పొడి మరియు పాల ప్యాక్-సింపుల్ గా చిటికెడు పసుపు పొడిని 1 చెంచా పచ్చిపాలతో కలపండి. -ఈ పేస్టును ముఖమంతా పట్టించి 10 నిమిషాల పాటు ఉంచండి. -ఒకసారి అయిపోయాక, గోరువెచ్చని నీటితో ముఖాన్ని కడుక్కోండి. తేనె మరియు టీట్రీ ఆయిల్ ప్యాక్- రెండు టీస్పూన్ల తేనెలో 4చుక్కల టీట్రీ ఆయిల్ కలపాలి- రెండూ బాగా కలిపిన తర్వాత ఈ మిశ్రమాన్ని నేరుగా చర్మానికి అప్లై చేయాలి, ఒక నిముషం అలాగే ఉంచుకోవాలి.

# కంటి కింద నల్లటి వలయాలను తొలగించటానికి ఆయుర్వేద పద్ధతులు

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మన రోజువారీ జీవితంలో మనల్ని ఇబ్బందిపెట్టే చర్మసమస్యల్లో కళ్ళ కింద వచ్చే నల్లవలయాలు ఒకటి. ఈ నల్లవలయాల వలన ఎవరైనా అలసినట్లు, డల్ గా కన్పించవచ్చు.అందుకే, పరిస్థితి ఇంకా పాడయ్యేముందే మీ ముఖాన్ని సంరక్షించుకోండి.మార్కెట్లో కంటి కింద నల్లటి వలయాలను తగ్గించడానికి అనేక కాస్మెటిక్ ఉత్పత్తులు మరియు లోషన్లు దొరుకుతున్నాయి.కానీ, ఈ ఉత్పత్తులలో ఉండే కఠిన పదార్థాలు ఈ చర్మసమస్యను మరింత పెంచవచ్చు. అందుకే సహజ పదార్థాలతో నల్లటి కళ్ల వలయాలను తగ్గించవచ్చు.నల్ల వలయాలు మరియు కళ్ళ వాపుకి ఆయుర్వేద చిట్కాలు బాగా పనిచేస్తాయి. దోసకాయ, టమాటా, రోజ్ వాటర్ వంటివి క్రమం తప్పకుండా వాడటం వలన కంటి వలయాలకి సానుకూల ఫలితాలు కలుగుతాయి.ఇవేకాక, మరికొన్ని పదార్థాలు నల్ల వలయాలు తగ్గించటానికి అద్భుతంగా పనిచేస్తాయి. అందుకని ఈ ఆర్టికల్, బోల్డ్ స్కైలో కొన్ని సులభమైన ఆయుర్వేద చిట్కాలను కళ్లకింద నల్ల వలయాలను తగ్గించుకోటానికి మీకోసం అందిస్తున్నాం. మరింత తెలుసుకోటానికి చదవండి...నల్ల వలయాలను తగ్గించే పదార్థాలలో అన్నిటికన్నా పైన ఉండేది దోసకాయ. దోసకాయ ఎలాంటి చర్మపు మచ్చలనైనా, నల్లదనాన్ని తగ్గిస్తుంది. నల్ల వలయాలను తగ్గించటంలో దోసకాయ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. రెండు దోసకాయ ముక్కలను కట్ చేసి, వాటిని ఫ్రిజ్ లో పెట్టండి. అవి చల్లబడ్డాక, వాటిని కళ్ళ కింద కొంత సమయం పెట్టి తీసేయండి.ఆలూను తురమండి. ఈ తురిమిన ముక్కలను కళ్లకింద పెట్టి కొద్ది సమయం తర్వాత తీసేయండి. ఈ పద్ధతి కళ్ళ కింద వలయాలను వెంటనే తగ్గిస్తుంది. ఇలా కొన్నిరోజులు ఈ చిట్కాను పాటించి చూడండి, చాలా తేడా కన్పిస్తుంది.రోజ్ వాటర్ కూడా కళ్లకింద వలయాలను తగ్గిస్తుంది. అది చర్మాన్ని బాగుచేసి, ఉపశమించి, చర్మాన్ని టోన్ చేస్తుంది. ఇందులో ఉండే అధిక గులాబి రసం నల్ల వలయాలను పల్చన చేస్తుంది. రెండు దూదిముక్కలను రోజ్ వాటర్ లో నానబెట్టండి. కంటి కింద వాటిని పెట్టి కొద్ది సమయం తర్వాత తీసేయండి.టమాటాలో బ్లీచింగ్



గుణాలుంటాయి. అది చర్మంపై నల్లదనాన్ని తీసేసి చర్మాన్ని లేతరంగులోకి మార్చి టోన్ చేస్తుంది. ఒక టమాటా ముక్కను తీసుకుని కంటిపై రుద్దండి మరియు కొంతసమయం తర్వాత కడిగేయండి.బాదం నూనెలో ఉండే అధిక విటమిన్ ఇ వలన నల్లవలయాలు తొలగిపోతాయి. కొన్ని చుక్కల బాదం నూనెను తీసుకుని, కంటిపై ప్రతి రాత్రి పడుకునేముందు రుద్దుకోండి.కొన్ని రోజుల్లోనే మీకు తేడా కన్పిస్తుంది.




# రాజమౌళి మహేష్ సినిమా సెట్స్ పైకి వెళ్ళేది అప్పుడే..!



29 ఎ దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో తెలుగు సినిమా రేంజ్‌ను హాలీవుడ్ వరకు తీసుకెళ్లాడు. ఇక ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత రాజమౌళి సినిమా ఎప్పుడు ఉంటుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో మహేశ్‌బాబు తో సినిమా చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించాడు. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌పై సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు నిర్మాత కె.ఎల్.నారాయణ. ఈ మూవీ షూటింగ్‌పై కె.ఎల్.నారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. గత కొన్ని నెలలుగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లు జరిగితే ఆగస్టు లేదా సెప్టెంబరులో షూటింగ్ మొదలు కావొచ్చు. ఈ సినిమా స్టోరీ చాలా బాగుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. కానీ ఎంత అవసరమైన పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాం అంటూ నిర్మాత కె.ఎల్.నారాయణ చెప్పుకొచ్చారు. ఇక ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు వి.విజయేంద్ర ప్రసాద్ కథను అందిస్తుండగా.. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం, పి.ఎస్.వినోద్ సినిమాటోగ్రఫీ.. వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్‌గా ఆర్.సి.కమల్ కణ్ణన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా మోహన్ బింగి, ఎడిటర్‌గా తమ్మిరాజు, కాస్ట్యూమ్ డిజైనర్ %a% స్టైలిస్ట్‌గా రమా రాజమౌళి పని చేయనున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వచ్చే నెలలో మూవీ కూడా లాంచ్ అవ్వనున్నట్లు తెలుస్తుంది. ఇండోనేషియాకు చెందిన హీరోయిన్ చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఇందులో హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయని సమాచారం.

## నా బాడీ సూపర్ డీలక్స్..
### 'యేవమ్' నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్ విడుదల




యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. "ఆడపిల్లనే! ఐతే ఏంటంట?" అంటూ పోలీసుగా సీరియస్ లుక్‌లో చాందిని ఉండగా.. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా చాందిని పాత్ర ఈ చిత్రంలో కనిపించనుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మరో కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. నా బాడీ సూపర్ డీలక్స్ అంటూ ఈ పోస్టర్ ఉండగా.. హారిక అనే బోల్డ్ పాత్రలో అషు రెడ్డి నటించబోతున్నట్లు తెలుస్తుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌క్ష్మ ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# మీరు దానిని ఎప్పటికీ కోల్పోకండి సమంత






టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్యం కారణంగా కొంతకాలం నటనకు విరామం ఇచ్చిన విషయం తెలిసిందే. మయోసైటిస్ వ్యాధితో బాధపడుతున్న సామ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఇక గత కొంతకాలంగా ఈ వ్యాధికి రకరకాల ప్రకృతి చికిత్సలు తీసుకుంటున్న సామ్. చికిత్సలో భాగంగా ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ.. చిల్ అవుతోంది. రీసెంట్‌గా యూరప్ ట్రిప్‌కి వెళ్లిన సామ్ అక్కడే తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంది. అయితే తాజాగా సామ్ పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సమంత జోడియాక్ సైన్ (రాశిఫలం) వృషభరాశి అన్న విషయం తెలిసిందే. తాజాగా తన రాశిపై పోస్ట్ పెట్టింది. 'మీరు వృషభరాశిని ఎప్పటికీ కోల్పోకండి' అంటూ ఓ కోట్ షేర్ చేసింది. వృషభ రాశి ఉన్నవారు వెనకడుగు వేయని మనస్తత్వం కలిగి ఉండి ధైర్యంగా ఉంటారని తెలిపింది. దీంతో ప్రస్తుతం సమంత షేర్ చేసిన పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. యాక్షన్ థ్రిల్లర్ 'సిటాడెల్' తర్వాత సమంత ఒక్క సినిమాకు కూడా సైన్ చేయలేదు. దీంట్లో వరుణ్ ధావన్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది సమంత. విదేశీచిత్రం 'చెన్నై స్టోరీస్' కూడా ఆమె సంతకం చేసింది. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది

# హరిహర వీరమల్లు సందడి షురూ
# టీజర్ విడుదల



దొరల్ని కొట్టి, పేదలకు పెట్టే రాబిన్‌హుడ్ తరహా పాత్రలో పవన్‌కల్యాణ్ నటిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. 'ధర్మంకోసం యుద్ధం' అనేది ఉపశీర్షిక. ఇది పవన్‌కల్యాణ్ నటిస్తున్న తొలి జానపద చిత్రం కావడం విశేషం. జాగర్లమూడి రాధాకృష్ణ(క్రిష్) దర్శకత్వంలో ఈ చిత్రం ఇప్పటికే 75శాతం పూర్తయింది. కాగా, మిగతా భాగాన్ని ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు, దర్శకుడు అయిన జ్యోతికృష్ణ.. క్రిష్ పర్యవేక్షణలో పూర్తిచేయనున్నట్టు గురువారం టీజర్ విడుదల సందర్భంగా మేకర్స్ ప్రకటించారు. పవన్‌కల్యాణ్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా నిర్మిస్తున్నట్టు వారు తెలియజేశారు. తొలి భాగానికి చెందిన టీజర్‌ని గురువారం విడుదల చేశారు. 17వ శతాబ్దం నాటి కథగా రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అప్పటి చార్మినార్, ఎర్రకోట, మచిలీపట్నం ఓడరేవు.. వంటి భారీ సెట్‌లను అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో నిర్మించారు. వీరమల్లుగా పవన్‌కల్యాణ్ సాహసాలు ఈ సినిమాలో హైలైట్‌గా నిలువనున్నాయని టీజర్ చెప్పకనే చెబుతున్నది. టీజర్‌లోని బలమైన సంభాషణలు, అద్భుతమైన విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేశాయి. మొఘల్ చక్రవర్తిగా బాబీడియోల్ నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. ఈ ఏడాది చివర్లో విడుదల కానున్న ఈ చిత్రంలో నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు ఇతర తారాగణం. ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్, వి.ఎస్.మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

# నోట్ల కట్టల కంటైనర్‌తో 'కుబేర' ఆసక్తి రేకెత్తేలా నాగార్జున ఫస్ట్‌లుక్



'కుబేర' అనే పేరుకి తగ్గట్టుగా, కంటైనర్ నిండా నోట్ల కట్టలు. దాని ఎదురుగా వర్షంలో గొడుగుతో నాగార్జున. ఫస్ట్‌లుక్‌లోనే సినిమాపై, అందులోని నాగార్జున పాత్రపై ఆసక్తి రేకెత్తేలా చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల. ఈ లుక్‌లో నాగ్ ట్రెండీస్టైలిష్‌గా, కాస్త ఏజ్డ్‌గా కనిపిస్తున్నారు. 'కుబేర' అన్న టైటిల్‌కి సరిగ్గా సరిపోయేలా ఉంది నాగ్ స్టిల్. ధనుష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో నాగార్జునది ప్రత్యేక పాత్ర అని గతంలో వార్తలొచ్చాయి. కానీ ఈ ఫస్ట్‌లుక్ చూస్తుంటే టైటిల్‌రోల్ నాగార్జునే చేసినట్టు అనిపిస్తున్నది. ఏదేమైనా నాగార్జున లుక్ మాత్రం ఆయన అభిమానులు మెచ్చేలా ఉందని చెప్పక తప్పదు. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కెమెరా: నికేత్ బొమ్మి, నిర్మాతలు: సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు.

# కావ్యదే వరంగల్!









హైదరాబాద్,నేటిధాత్రి:

వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య గెలుపు నల్లేరు మీద నడకే అనిపిస్తోంది. ఒక బలమైన నాయకుడి వారసురాలిగా, మానవతా విలువలున్న వైద్యురాలిగా, సామాజిక సేవకురాలిగా కావ్యకు ఎంతో గుర్తింపు వుంది. ఆమె చేసిన సామాజిక సేవ కార్యాక్రమాలతో ఆమెకు ఇప్పటికే ప్రజల్లో ఎంతో పేరుంది. మంచి గుర్తింపు వుంది. అందుకే కావ్య కేంద్రంగానే వరంగల్ పార్లమెంటు ఎన్నికల చర్చ జోరుగా సాగుతోంది. ఒక రకంగా చెప్పాలంటే కావ్య పేరు తెరమీదకు వచ్చినప్పటి నుంచే ఆమె గెలుపుపై అనేక అంచానాలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ పార్టీ టికెట్‌తో ఆమె గెలుపు ఖాయమైంది. ఎందుకంటే కడియం శ్రీహరికి వున్న పేరు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరకీ లేదు. ఉమ్మడి వరంగల్‌రాజకీయాలను కొన్ని దశాబ్ధాల పాటు శాసిస్తున్న నాయకుడు కడియంశ్రీహరి. ఆయనకు ప్రజా సమస్యలు తెలుసు. ప్రజలు ఎదుర్కొనే బాధలు తెలుసు. వాటి పరిష్కారం తెలుసు. వరంగల్ బాగోగులు ఆయనకు మాత్రమే తెలుసు. అందుకే ఆయన కాలాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీలలో గుర్తింపు లభించింది. అన్ని పార్టీలలోనూ పెద్ద పీట వరించింది. ఆయన నిస్వార్ధ పూరితమైన ప్రజా సేవ వరంగల్ ప్రజలందరికీ తెలుసు. అందుకే ఆయనకు అంతటి గుర్తింపు. ఆ క్రమంలోనే ఆయన జిల్లా రాజకీయాలనే కాదు, జిల్లా అభివృద్దిలో ఆయన పాత్ర ఎంతో గొప్పది. కడియం ప్రాతినిధ్యం అంత గొప్పగా సాగింది. ఆయన చేసిన ప్రజా సేవ ఆయన కూతురు కావ్య కూడా పునికి పుచ్చుకున్నది. చిన్న వయసులోనే ఆమె అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేసింది. వైద్యురాలిగా పేదల గుండెల్లో గూడు కట్టుకొని వుంది. ప్రభుత్వ వైద్యం అంటే చాలా మందికి చిన్న చూపు వుండేది. కాని కడియం కావ్య లాంటి వైద్యుల మూలంగా ప్రభుత్వ వైద్యానికి కూడా పేరొచ్చింది. ఉపాధ్యాయుడుగా కడియం శ్రీహరి రేపటి తరాన్ని తీర్చిదిద్దారు. నాయకుడిగా వచ్చే తరానికి బాటలు వేశారు. ప్రజా సేవకుడిగా తన కూతురుకు సామాజిక సేవను, బాధ్యతను నేర్పారు. అందుకే ప్రజలు కావ్యను ప్రచారంలో ఎంతో ఆదరిస్తున్నారు. ఓ వైపు బలమైన కాంగ్రెస్ పార్టీ తోడుగా, నాయకుల అండగా, కుటుంబ నేపథ్యం ఆసరాగా, తండ్రి శ్రీహరి సేవలు బాసటగా అన్ని రకాలుగా కావ్య గెలుపుకు కారణం కానున్నాయి.

## వరంగల్ నియోజకవర్గంలో ఎక్కడ విన్నా కావ్య పేరు తప్ప మరొకరి పేరు వినిపించడం లేదు.

ఇతర పార్టీల నేతలకు అంతగా గుర్తింపు లేదు. జిల్లా రాజకీయాల్లో భీష్మని పాత్రలో వున్న కడియం ఆశీస్సులతోనే చాలా మంది ఎదిగారు. నాయకులయ్యారు. ఆయన ఒక రాజకీయ పాఠశాల. కడియం స్కూలుకు అంత పేరుంది. అంత బలముంది. అదే కావ్యకు వరం కానుంది. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుంది. ఆరు గ్యారెంటీలతో ప్రజల మన్ననలు పొంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌ఎంతో బలంగా వుంది. ప్రజలు కూడా కాంగ్రెస్‌ను ఎంతో ఆదరిస్తున్నారు. ఇప్పటికే అమలౌతున్న ఆరు గ్యారెంటీలు ప్రజల్లో ఎంతో విశ్వాసం నిండి వున్నాయి. తెలంగాణలో ప్రజా పాలన వచ్చిన తర్వత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జవాబుదారి పాలన మన కళ్ల ముందు ఆవిష్కృతమైంది. అందువల్ల ప్రజలు కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో బ్రహ్మరథం పడుతున్నారు. కావ్య ప్రచారానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున కావ్యను సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఎక్కడికెళ్లినా మంగళహారతులతో స్వాగతం పలికి దీవిస్తున్నారు. గెలిపిస్తామంటూ మాట ఇస్తున్నారు. కడియం కావ్యకు కాంగ్రెస్ నుంచి టికెట్ ప్రకటించగానే రాజకీయ వాతావరణమంతా ఒక్కసారిగా మారిపోయింది. ఎండాకాలంలో ఉక్కపోత పెరిగినట్లు ఇతర పార్టీలకు ఊపిరి సలపకుండా పోయింది. జిల్లాలోని నాయులు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులంతా ఎంతో కష్టపడి కావ్య కోసం పనిచేస్తున్నారు. కావ్య గెలుపు ఇప్పటికే ఖాయమైంది. కాకాపోతే మంచి మెజార్టీ కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి.

## వరంగల్ పార్లమెంటు పరిధిలో కావ్యకు ప్రజల ఆదరణ చూసి ఇతర పార్టీలకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి.

ఎక్కడ చూసినా కావ్య ప్రచారంలో దూసుపోతున్నారు. ఇతర పార్టీలు ప్రచారంలో బాగా వెనుకడి వుండడమే కాదు, కావ్యను ఢీ కొనడం అంత సులువు కాదని చేతులెత్తేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే వరంగల్‌లో ఇప్పటికే బిఆర్ఎస్ పరిస్ధితి గల్లంతైంది. ఆ పార్టీ మెజార్టీ ఎమ్మెల్యే సీట్లు కోల్పోయింది. ఆయా స్ధానాలలో కాంగ్రెస్ బలం వెయ్యి రెట్లు పెరిగింది. పదేళ్లుగా ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ ప్రజల్లో నిండిపోయింది. ఇప్పుడు బలమైన నాయకత్వంతో వుంది. వరంగల్‌పార్లమెంటు పరిధిలో వున్న అసెంబ్లీ నియోజకవర్గాలన్నీ కాంగ్రెస్ చేతిలోనే వున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటూ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల ఓట్లు చాలు..కావ్య బంపర్ మెజార్టీతో గెలుస్తుంది. ప్రజల ఓట్లు తోడైతే రికార్డు మెజార్టీ సొంతం కావడం ఖాయం. అంత గొప్పగా ఆయన విజయం కళ్ల ముందు కనిపిస్తోంది. ఇక బిజేపి పరిస్ధితి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వరంగల్‌లో బిజేపికి అంత అనుకూలత లేదు. నాయకులు లేరు. కార్యకర్తలు లేరు. జాతీయ పార్టీగా ఎన్నికల్లో తలపడడం తప్ప, గెలుపు కోసం చేసే ప్రయత్నం అన్నది ఆ పార్టీకి కల్ల. వరంగల్‌లో కారు ఎప్పుడో షెడ్డుకు పోయింది. ఇక అది బాగు పడేదిలేదు. కాంగ్రెస్‌ను ఢీ కొట్టే పరిస్ధితి లేదు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఎంతో సంతోషంగా వున్నారు. వివాదాలు లేవు. విమర్శలు లేవు. అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా వున్నారు.

## జాతీయ స్ధాయిలో కూడ ఈసారి కాంగ్రెస్ పార్టీకి మంచి ఊపు కనిపిస్తోంది.

బిజేపి పదేళ్ల కాలంలో ప్రజలను పీల్చుకుతిన్నది. ధరల మోతతో సామాన్యును నడ్డి విరిచింది. కాంగ్రెస్ పాలనలో రూ.400 వందలున్న సిలిండర్ ధర మూడు రెట్లు పెంచారు. బిజేపి అదికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచారు. ఇలా చెప్పుకుంటూ పోతే బిజేపి దేశానికి చేసిందేమీ లేదు..దేశంలో నిర్మాణమైన ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ హయాంలో నిర్మాణం చేసినవే. దేశానికి అన్నం పెడుతున్న ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ పాలనతో కట్టినవే. అంతే కాదు ఉత్తర తెలంగాణకు జీవమైన దేవాదుల ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది కడియం శ్రీహరే..కావడం విశేషం. దేశంలో సేవా రంగాలలో ప్రజలకు ఎనలేని సేవ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. అందుకే పదేళ్లుగా బిజేపిని ఆదరించిన ప్రజలు , ఇక బిజేపికి దేశ వ్యాప్తంగా చరమగీతం పాడనున్నారు. మళ్లీ కాంగ్రెస్ వస్తేనే దేశం సస్యశ్యామలమౌతుంది. వైద్యరంగంలో సాగు రంగంలో పురోగమిస్తుంది. దేశానికి అన్నం పెడుతుంది. కాని బిజేపి పెత్తందారులు కొమ్ముకాస్తుంది. పారిశ్రామిక వేత్తలకు అండగా వుంటుంది. సామాన్యులను పీడించుకుతింటుంది. ఇవన్నీ అంశాలు కాంగ్రెస్‌కు ఈసారి ఎంతో అనుకూలం కానున్నాయి. అందులో వరంగల్ లో కావ్య గెలుపు బాటలు వేయనున్నాయి.

## తండ్రి శ్రీహరి సామాజికస్పృహను వారసత్వంగా స్వీకరించి కావ్యకు పేద ప్రజలంటే ఎంతో ఇష్టం.

ఆమెకు పేదలంటే ప్రాణం. ఎంతో మందికి ఉచిత వైద్యం అందించింది. ఎంతో మంది పేదలను ఆదుకున్నది. అందులో భాగంగా మానవత్వాన్ని చాటుకున్న కావ్య ఐనవోలు గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన ఇద్దరు పిల్లలను చేరదీసి, వారి ఆలనా పాలనా గత కొన్నేళ్లుగా చూస్తున్న గొప్ప వ్యక్తిత్వం వున్న నాయకురాలు కావ్య. ఆ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. వారికి జీవితాలకు అండగా వున్నారు. ఇలా కావ్య చేసిన అనేక సామాజిక కార్యక్రమాలు ప్రజలకు తెలుసు. అందువల్ల కావ్య ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఎంతో ఆదరిస్తున్నారు. ఆశీర్వదిస్తున్నారు. గెలిపిస్తామని మాటిస్తున్నారు. గెలుపు కావ్యదే అని భరోసా ఇస్తున్నారు. ప్రజల స్పందనతో ఇతర పార్టీల గుండెల్లో రైళ్లు పరుగెతున్నాయి. ఇంత దాక వచ్చిన తర్వాత తమ ప్రచారం కూడా వృధా అని చేతులెత్తేస్తున్నారు. వాళ్లు కూడా కావ్యకు ఎంత మెజార్టీ రావొచ్చో అన్న విషయలను చర్చించుకుంటున్నారు. కావ్య విజయం గురించే మాట్లాడుకుంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- కావ్య గెలుపు నల్లేరు మీద నడకే.
- అన్ని వర్గాల ఆదరణ కావ్యకే.
- మహిళా లోకం మద్దతు కావ్యకే.
- బిఆర్ఎస్, బిజేపికి ఇక చుక్కలే.
- వరంగల్ లో బలంగా కాంగ్రెస్.
- అడ్రస్ గల్లంతైన బిఆర్ఎస్.
- అంతంతమాత్రంగానే బిజేపి.
- ప్రచారంలో దూసుకుపోతున్న కావ్య.
- మహిళల మంగళహారతుల స్వాగతాలు.
- పల్లెల్లో సంబురంగా ప్రచారం.
- మండుటెండల్లోనూ కాంగ్రెస్ కార్యకర్తల్లో కనిపిస్తున్న ఉత్సాహం.
- కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణుల సంకల్పం.
- విభేదాలు అభూత కల్పనలు.
- పార్టీ బలంగా వున్నప్పుడే ఇలాంటి ఆరోపణలు.
- ఎన్నికలను కాంగ్రెస్ జారవిడుచుకోదు.
- అధికారంలో వుండి ఏ ఒక్క సీటు వదులుకోదు.
- వరంగల్ లో కారుకు లేదు చోటు.
- ఆ పార్టీ ప్రచారానికే దిక్కులేదు.
- కావ్యకు ఎదురులేదు.
- కావ్య గెలుపుకు తిరుగులేదు.
- కడియం రాజకీయ చాణక్యం... విజయాలన్నీ శ్రీహరి సొంతం.
- సొంతంగా ఎదిగిన నేత "శ్రీహరి".
- మచ్చలేని నాయకత్వం "శ్రీహరి"ది.
- "శ్రీహరి నిజాయితీ".."కావ్యకు వరం".
- వరంగల్ లో కాంగ్రెస్ గెలుపుకు మార్గం.
- కావ్య గెలుపు వరంగల్ కాంగ్రెస్ సమిష్టి విజయం.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999